ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ సమకాలీన అంశాలను
విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

- కేసును ఛేదించిన కరీంనగర్ పోలీసులు
- సుబోధ్ గ్యాంగ్ పనిగా గుర్తించి అరెస్ట్
- మీడియా ముందుకు ముగ్గురు దోపిడీ దొంగలు
- రెక్కీ నిర్వహించి దోపిడీకి పాల్పడ్డట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరణ

➤ 2వ పేజిలో..

FRIDAY 15TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 58 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 15 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 58 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### నీట్-యూజీ2026 రద్దు...

# మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్,మే14: నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు

➤ మిగతా 2వ పేజిలో..



## చివరిగింజ వరకు కొంటాం

- మంత్రి ఉత్తమ్ హామీ
- పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

ఖమ్మం,మే14:రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా

➤ మిగతా 2వ పేజిలో..

## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

- వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్
- వారానికి ఒకరోజు నో వెహికిల్ డే
- సిఎం రేఖాగుప్తా పలు నిర్ణయాలు ప్రకటన



న్యూఢిల్లీ,మే14: దేశ వ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై

➤ మిగతా 2వ పేజిలో..



## అత్యుత్తమ మార్కులు సాధించిన బిసి విద్యార్థులు

### ప్రతిభా పురస్కారాలు అందచేసిన మంత్రులు

హైదరాబాద్,మే14: బంజారాహిల్స్ కొమురంభీం భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ గురుకులాలు సంక్షేమ హాస్టళ్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు

➤ మిగతా 2వ పేజిలో..




## కేరళ సిఎంగా విడి సతీషన్

- ఉత్కంఠకు తెరదించిన కాంగ్రెస్
- పదరోజుల కసరత్తు అనంతరం ప్రకటన

తిరువనంతపురం,మే14: కేరళ సీఎం పోస్టుపై ఉత్కంఠ వీడింది. ఆ రాష్ట్రానికి తదుపరి సీఎంగా వీడీ సతీశన్ ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ పదవి కోసం కె.సి.వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరకు సతీశన్‌నే ముఖ్యమంత్రి పదవి వరించింది. గత నెలలో జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించింది. మొత్తం 140 స్థానాల్లో పోటీపడిన ఈ కూటమి 102 చోట్ల విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవికి పోటీ ఎక్కువగా ఉండటంతో సతీశన్ ఎంపికకు అధిష్ఠానం పది రోజుల సమయం తీసుకోవడం గమనార్హం. కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. మంచి వక్తగానూ గుర్తింపు వచ్చింది. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు

➤ మిగతా 2వ పేజిలో..

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం



- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు

హైదరాబాద్,మే14: మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను

➤ మిగతా 2వ పేజిలో..



## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ భేటీ

హైదరాబాద్,మే14: మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో

➤ మిగతా 2వ పేజిలో..

## కేరళ సిఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు

హైదరాబాద్,మే14: కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

➤ మిగతా 2వ పేజిలో..

## పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసు

కరీంనగర్,మే14: కరీంనగర్ పట్టణంలోని పీఎంజే జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపి.. నగలు దోపిడీకి పాల్పడింది సుభోద్ సింగ్ గ్యాంగ్ అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జరిగాసింగ్ అని చెప్పారు. గురువారం కరీంనగర్‌లో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ గౌస్ ఆలం విలేకర్లతో మాట్లాడుతూ ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొత్తం 161.4 తులాల బంగారు ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగతనం చేసిందని వివరించారు. మొత్తం వీటి విలువ రూ. 82 లక్షలు ఉంటుందన్నారు. బిహార్‌కు చెందిన సుభోద్ గ్యాంగ్‌కి.. గోల్డెన్ తీఫ్‌గా పేరుందని గుర్తు చేశారు. పీఎంజే జ్యువెలరీ షాపులో ముందుగా రెక్కీ నిర్వహించి.. అనంతరం ఈ దోపిడీని ఈ గ్యాంగ్ చేసిందన్నారు. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని మెహతాబ్ వద్ద ఈ ముఠా సెల్ ఫోన్, సిమ్స్ కొనుగోలు చేసినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్‌లలో బంగారు షాపులపై ఈ గ్యాంగ్ రెక్కీ నిర్వహించిందని చెప్పారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జాగీరా సింగ్ సహా ప్రద్యుమన్, మెహతాబ్ ఖాన్‌లను అరెస్ట్ చేశామని సీపీ తెలిపారు. వీరు నకిలీ ఆధార్, నకిలీ బైక్ నెంబర్లు, నకిలీ పేర్లతో తిరుగుతూ ఈ దోపిడీలకు పాల్పడతారని సీపీ గౌస్ ఆలం వివరించారు. రెండు నెలల ముందు ఈ గ్యాంగ్ తెలంగాణకు వచ్చిందని సీపీ గౌస్ ఆలం వివరించారు. ముగ్గురు నిందితులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియాకు చూపించారు. నిందితులను 12 రోజుల పాటు దోపిడీ దొంగల కేసులో పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్టాల్లో్ర సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు. పిస్టల్స్‌తో వచ్చిన ఐదుగురు దొంగలు.. సిబ్బందిపై కాల్పులు జరిపి సుమారు కిలోన్నరకుపైగా బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు జరిపిన కాల్పుల్లో షాపు సేల్స్ మేనేజర్ ముస్తాక్ అలీతో పాటు సిబ్బంది కమల్, మధుకర్, సెక్యూరిటీ గార్డు రాజేశ్ తీవ్రంగా గాయపడ్డారు. షాపులోకి ఎంటరైన ఐదు నిమిషాల్లోనే పని ముగించుకున్న దొంగలు.. బయటికి పరుగెత్తి పల్సర్, అపాచీ బైక్‌లపై పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన సిబ్బందిని ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఎంపీ బండి సంజయ్ ఆఫీస్, జిల్లా జడ్జి ఇంటికి సమీపంలోనే సినీ ఫక్కీలో భారీ చోరీ జరగడంతో తీవ్ర కలకలం రేగింది.

## పొదుపు చర్యలకు దిగిన ఢిల్లీ ప్రభుత్వం

కేంద్రీకృతమై ఉన్నాయి. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం ? నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది.ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది. ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది. ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

## నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# చివరిగింజ వరకు కొంటాం

తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషనర్ భేటీ

పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## కేరళ సిఎంగా విడి సతీశన్

రాజకీయాలకు తావివ్వకుండా సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. పాలనాపరంగా ఎలాంటి అనుభవం లేని సతీశన్‌ను ప్రతిపక్ష నేతగా నియమిస్తూ తీసుకున్న నిర్ణయంపై అప్పట్లో పలువురు అనుమానం వ్యక్తంచేశారు. కానీ ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా తనను తాను నిరూపించుకున్నారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పరాజయాలతో సతమతమవుతుంటే.. రాష్ట్రంలో మాత్రం హస్తం పార్టీ శ్రేణుల్లో ఆయన ఉత్సాహం నింపారని రాజకీయ విమర్శకులే అంగీకరించిన సందర్భాలున్నాయి. ఎన్నికల వేళ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించిన.. విజయన్(ఖతినిజీసజాతి ÷ఎతితీజాజీని) కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. క్షేత్రస్థాయిలోకి బలంగా చొచ్చుకెళ్లారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ నాయకత్వం వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మటుకు సతీశన్ పేరు ఎక్కువగా వినిపించింది. దాంతో ప్రజాభిప్రాయం వైపే మొగ్గు చూపిన అధిష్ఠానం చివరకు ఆయన్నే సీఎం పదవికి ఎంపిక చేయాల్సివచ్చింది.

## కేరళ సిఎం అభ్యర్థి సతీషన్‌కు రేవంత్ అభినందనలు

➢ మొదటి పేజి తరువాయి

ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అత్యుత్తమ మార్కులు సాధించిన బిసి విద్యార్థులు

➢ మొదటి పేజి తరువాయి

పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరిలు వీటిని అందించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , ఎంజేపి సెక్రటరీ సైదులు, బీసీ కమిషన్ సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి మాట్లాడుతూ.. విద్య వినయాన్ని ఇస్తుంది, వినయం వ్యక్తిని గొప్పవాడిని చేస్తుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. విద్య ప్రపంచాన్ని మార్చడమే కాకుండా, బానిసత్వం నుంచి బయటకు తీసుకు వస్తుందని నెల్సన్ మండేలా, మహాత్మా జ్యోతిరావు పూలే లు చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్ లో ప్రతి విద్యార్థి భాగం కావాలి.విద్య ఎవరి సొత్తు కాదు, సరస్వతీ దేవికి రంగు, రూపు తేడా ఉండదు. విద్యపై మనం చూపే ఏకాగ్రతే మనల్ని ముందుకు నడిపిస్తుంది. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం కనుక 100శాతం ఉత్తీర్ణత సాధించాలి.అన్ని రంగాల్లో బీసీలు ముందుండాలి. 100 సంవత్సరాలుగా చేయని కులగణన ను ప్రజా ప్రభుత్వం చేసింది. విద్యలో ఒత్తిడి ఉండొద్దని 25 వేల మంది టీచర్లకు బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చాం అవకాశాన్ని సృష్టించుకున్నవాళ్లే సమర్థులు అవుతారు.రాజకీయాలు అనగానే ఒక ధోరణి ని విడనాడాలి.భవిష్యత్ లో అసెంబ్లీ, పార్లమెంటుకు ఎన్నికై చట్టాలు చేయాలి. రాజకీయ నాయకులు చేసే చట్టాలు దేశ భవిష్యత్తును మారుస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగం విప్లవాత్మకంగా మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి శ్రీహరి వివరించారు.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (ట్రైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ఃక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ల ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు. సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

- రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
- జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం,మే14:స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేందప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓఃూఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలభై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్య పోయారని తెలిపారు. యుద్ధాలు జియో పాలిటిక్స్ వల్ల యూరియా సరఫరాలో కేంద్రం అనుకున్న స్థాయిలో సరఫరా చేయలేదని అన్నారు. ప్రతి ఏటా మన దేశంలో లక్ష కోట్ల రూపాయలు పామాయిల్ దిగుమతి అవుతోందని వివరించారు.

# సింగరేణికి పూర్వ వైభవం తీసుకొస్తాం

- కొత్త గనులు -- కొత్త ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం.
- తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 14/ అక్షరం న్యూస్ –:

సింగరేణి కార్మికులతో కాకా కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి వివేక్ వెంకటస్వామి. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు, అధికారులు సమిష్టిగా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. సింగరేణి సంస్థకు రూ.400 కోట్ల నిధులు ఇప్పించి లక్ష ఉద్యోగాలను కాపాడిన వ్యక్తి కాకా వెంకటస్వామి" అని మంత్రి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కోల్ బ్లాక్ టెండర్లలో సింగరేణి సంస్థ పాల్గొనేలా చర్యలు తీసుకుంటోందన్నారు. మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే–5 గనిపై శ్రమశక్తి అవార్డు గ్రహీత ఏడుకోల పవన్ కుమార్ సన్మాన కార్యక్రమానికి మంత్రి వర్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్‌లను మంత్రి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ప్రేక్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు రూ.10 వేల పెన్షన్ వచ్చేలా ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్‌లో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కొత్త గనులు ప్రారంభమైతే కొత్త ఉద్యోగాలు వస్తాయని, ఆర్కేపీ ఓపెన్‌కాస్ట్ ఫేజ్–2 ద్వారా సుమారు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఫారెస్ట్ అనుమతులు వచ్చిన వెంటనే గనిని ప్రారంభిస్తామని వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి అధ్యక్షతన త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.





## ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులోని

# కాంట్రాక్ట్ కార్మికులకు అలవెన్సులు చెల్లించాలి

- గీట్ల లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను బ్రతికించాలని ఈనెల 17న హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్ర సదస్సుకు కార్మికుల పెద్ద ఎత్తున తరలిరావాలని సిఐటియు నాయకులు గురువారం ఎన్టిపిసి లేబర్ గేటు వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులో "కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎన్టిపిసి ఉనికికే ప్రమాదం" కరపత్రాలను ఆవిష్కరించి, కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి

మాట్లాడుతూ, ఎన్టిపిసి లో ఇప్పటికీ డిస్ఇన్వెస్ట్మెంట్ పేరుతో 49% షేర్లను ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి వేయడం జరిగింది. ఇంకా రెండు/మూడు శాతం షేర్లు కనుక డిస్ఇన్వెస్ట్మెంట్ జరిగితే ఎన్టిపిసి ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. కాబట్టి ఎన్ టి పి సి పరిరక్షణకు కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్టిపిసి ప్రైవేటీకరణ జరిగితే పర్మినెంట్ ఉద్యోగాలేమో గాని కాంట్రాక్టు ఉద్యోగాలు కూడా నరకప్రాయంగా తయారవుతాయి ఎన్టిపిసి ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నది కాబట్టే కనీసం కొన్ని అలవెన్స్ సాధించుకోవడం జరిగింది. అదే ప్రైవేట్ యాజమాన్యం అయితే తమకు లాభాలే తప్ప కార్మిక సంక్షేమ పట్టదు. కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుంది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల మూలంగా పర్మనెంట్ ఉద్యోగుల స్థానంలో నాన్ పెర్మనెంట్, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిస్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు వంటి ఉద్యోగ భద్రత లేని నియామకాలు జరుగుతున్నాయి. శాశ్వత మరియు కీలక పని స్థలాల్లో కూడా వీరిని ఉపయోగిస్తున్నారు. అంతేకాక తెలంగాణ ప్రాజెక్టులో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు తప్ప ఎలాంటి అలవెన్సు వర్తింపజేయకుండా యాజమాన్యం వివక్షత చూపుతుంది. ఒకే పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులను ఒకే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. రానున్న కాలంలో తెలంగాణ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా అలవెన్సులు సాధించుకునేలాగా పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి యాకుబ్, కాదాసి మల్లేష్ పాల్గొన్నారు.



## విద్యా వారోత్సవాల్లో భాగంగా

# ఎన్టిపిసి ఏరియాలో ఘనంగా "బడిబాట" ర్యాలీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎన్‌టీపీసీ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం "బడిబాట" కార్యక్రమాన్ని ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లో నిర్వహించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేయడం, ప్రతి చిన్నారిని పాఠశాలకు చేర్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ ర్యాలీ చేపట్టారు. బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు పెంపు, నిరంతర హాజరు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి ప్రజలకు వివరించారు. "ప్రతి పిల్లవాడు బడికి వెళ్లాలి -- విద్యతోనే భవిష్యత్ వెలుగొందాలి" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎన్‌టీపీసీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. జయరాజ్ సన్మానించారు. ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా నమోదైన హాజరులో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయుల కంటే అధికంగా 90 శాతం హాజరు నమోదు చేసినందుకు ఆయనను అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## 26న ఢిల్లీలో ఎన్ జె పి సి సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి లిమిటెడ్ 29వ ఎన్ జె పి సి నేషనల్ జాయింట్ పెర్ఫార్మన్స్ కమిటీ మీటింగ్ ఈనెల 26న ఢిల్లీలో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి జాతీయ సంఘాల నేతలు, వివిధ ప్లాంట్ల నుంచి గుర్తింపు పొందిన యూనియన్ల ప్రతినిధులు హాజరవుతారు. ఎన్ టి పి సి యాజమాన్య పక్షాన ఒక ప్రతినిధి బృందం ఉంటుంది. జాయింట్ పెర్ఫార్మెన్స్ కమిటీ ఎన్ టి పి సి లో ఉత్పత్తి ఉత్పాదకత కార్మికుల సంక్షేమం తదితరాంశాలపై చర్చిస్తారు. ఈ సమావేశానికి రామగుండం నుంచి ఐఎన్టీయూసీ నేత ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా, రామగుండం గుర్తింపు యూనియన్లైన బిఎంఎస్ ఐఎన్టీయూసీ నుంచి ఒక్కొక్క ప్రతినిధి వెళ్తారు.

## గవర్నర్ ను కలిసిన రాష్ట్ర సలహాదారు హర్కర వేణుగోపాల్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తెలంగాణ ప్రభుత్వ ప్రోటోకాల్, పౌర సంబంధాల సలహాదారు హర్కారా వేణుగోపాల్ రావు గురువారం లోక్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారు స్నేహపూర్వకంగా చర్చించినట్లు సమాచారం. హర్కారా వేణుగోపాల్ రావు గవర్నర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంపై సమీక్ష నిర్వహించిన జి.ఎం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 14/అక్షరం న్యూస్ –:

సింగరేణి మందమర్రి ఏరియాలో 18 నుండి నిర్వహించనున్న మల్టీ డిపార్ట్‌మెంటల్ మీటింగ్ గురించి సమీక్షా సమావేశం, ప్రెస్ మీట్ అండ్ యూనియన్ నాయకులతో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మందమర్రి ఏరియాలో ఈ నెల 18 నుండి వివిధ విభాగాల మధ్య సమన్వయం పెంచే లక్ష్యంతో 'మల్టీ డిపార్ట్‌మెంటల్ మీటింగ్' నిర్వహించబడుతుందని అన్నారు. ఈ మల్టీ డిపార్ట్‌మెంటల్ మీటింగ్ ద్వారా వివిధ శాఖల మధ్య సమన్వయం మరియు అభివృద్ధి పనుల వేగవంతం గురించి చర్చించనున్నారని అన్నారు. ఈ సమావేశాలు మందమర్రి ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్మెంట్ల లో నిర్వహించనున్నట్లు వారు వివరించారు. ఏఐటీయూసీ యూనియన్ డెలిగేట్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్మిక సమస్యలు మరియు సంస్థ ప్రగతిపై చర్చించనున్నారు. మందమర్రి ఏరియాలో నాణ్యత, ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంపొందిస్తూ సంస్థను ముందుకు తీసుకువెళ్లడమే ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి ఎల్ ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐ.డి కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు, ఉత్తమ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు గారి నియమితులైన బీహెచ్ ను కలిసిన రామగుండం నేతలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన వి. హనుమంతరావును గురువారం అంబేద్కర్ సచివాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అర్కల వేణుగోపాలరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వారు వి. హనుమంతరావుకు శాలువాలతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఆయన సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## 21వ డివిజన్‌లో మెగా పేరెంట్ టీచర్ సమావేశం -- బడిబాట కార్యక్రమం నిర్వహణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

21వ డివిజన్ లక్ష్మీపురం గేట్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్ టీచర్ సమావేశం మరియు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాలకుర్తి మండల విద్యాధికారి విమల, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు గణనీయంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, డివిజన్ పరిధిలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఎఫ్‌సీఐ, లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాల, వీర్లపల్లి ప్రాథమిక పాఠశాల, ఎలుకలపల్లి ప్రాథమిక పాఠశాల, యూపీఎస్ ఎలుకలపల్లి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బాల్యమిత్రుని కూతురి పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి మిత్రులు.....



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

చిన్ననాడు ఆటపాటలతో ఉల్లాసంగా చదువును కొనసాగించి ,ఉద్యోగాలలో చేరి విధులు నిర్వహిస్తున్న సమయంలో విధి వక్రీకరించడం తో ముగ్గురు ఆడపిల్లలు గల ఆ తండ్రీ విగతజీవిగా మారిన క్రమంలో ఆ కుటుంబపు కలలు కళ్ళలైనాయి. ఇంటిపెద్ద కనుమరుగు కావడంతో ఇంటి బాధ్యతను తన భుజాన వేసుకుని ముగ్గురు ఆడపిల్లలను చదివించింది. ఆ ఇంటి ఇల్లాలు వివరాల్లోకి వెళితే గోదావరి ఖని తిలక్ నగర్ లో నివాసముండే సానం రాజమౌళి అనారోగ్య కారణాల వలన చనిపోయాడు. అతనికి ముగ్గురు అమ్మాయిలు. అందులో ఒక అమ్మాయికి పెళ్లి సంబంధం కుదరటంతో వారి కుటుంబం చాలా పేదరికంలో ఉన్నందున బాల్య మిత్రులంతా స్పందించారు. పదవ తరగతి వరకుఎనిమిదవ కాలనీ సింగరేణి స్కూల్ లో చదివిన 1985-86 బ్యాచ్ సంబంధించిన మిత్రులందరు కలిసి సానం రాజమౌళి అమ్మాయి పెళ్లి కి 66500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పోతరాజు రవి, అన్వర్, శ్రీధర్, యాదగిరి, నారాయణ, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సలీం, సుదర్శన్, మోహన్, ఏ.తిరుపతి రామలక్ష్మి, పద్మ , ఏ. రాజయ్య, కే. రాజయ్య, కోటేష్, స్వర్ణ, సంగీత, కుసుమ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 14:

మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల తెలుస్తుంది .మన ఊరి బడిలోనే మన పిల్లలను చదివిద్దాం.. అనే భావనను తల్లిదండ్రులలో కల్పించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తునే... ప్రభుత్వ పాఠశాలలో చేరండి.. నాణ్యమైన విద్యను పొందండి..మీ పిల్లలను ప్రయోజకులను చేయడం మా బాధ్యత అంటూ ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 36 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, 36 మంది ఉత్తీర్ణులయ్యారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఉతీ ర్ణత సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఇంటర్మీడియట్ విద్య కోసం ప్రభత్వ కళాశాలలలోనే అడ్మిషన్లు తీసుకోవాలని, ప్రభుత్వ కళాశాలలలోనే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుందని ఉ పాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం ఉమారాణి,ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఉపేందర్,ఉపాధ్యాయులు బాల్నే నాగభూషణం, సురేందర్, రాములు, శ్రీలత, రేణుక, లావణ్య, రాణి తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

- శ్రమ శక్తీ అవార్డ్ గ్రహీతలు పవన్, లక్ష్మణ్ లకు సత్కారం
- కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపు
- గనిలోపలికి దిగి పని ప్రదేశాలను పరిశీలించిన మంత్రి.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/మే 14/ అక్షరం న్యూస్ -:

సింగరేణి అభివృద్ధికి కార్మికులు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మందమర్రి ఏరియాలోని కెకె-5 గనిపై శ్రమ శక్తి అవార్డు గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ లను సన్మానించే కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. అనంతరం ఆయన గని పరిసరాల్లో కార్మికులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. గనిపై పనిచేసే ప్రతి కార్మికుడు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ పురోభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు. శ్రమ శక్తి అవార్డు గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ ల ప్రతిభను అభినందిస్తూ మంత్రి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు లోబడి, రాబోయే కోల్ బ్లాక్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొత్త గనులు ప్రారంభించడం ద్వారానే నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.



ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2): ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2 ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. అటవీ శాఖ అనుమతులు రాగానే ఈ గని పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. మందమర్రి ఏరియా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి మార్గదర్శకత్వంలో మందమర్రి ఏరియాను ఉత్పత్తి, రక్షణలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, లక్ష్మణ్ లు ఇతర కార్మికులకు స్ఫూర్తిదాయకమని. గని భద్రతను పాటిస్తూనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. మేనేజ్మెంట్ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది," అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఏరియా జనరల్ మేనేజర్ మరియు అధికారులతో కలిసి గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఐ. ఎన్.టి.యూ.సి కేంద్ర కమిటీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, కేకే--5 గని మేనేజర్ శంభునాథ్ పాండే, వివిధ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకుముందు సింగరేణి కార్మికులు, అధికారులు మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి..

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన..
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు..
- రామన్నపేట క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)

ఖమ్మం :పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నుంచి.. ఆడబిడ్డల ఉచిత ప్రయాణం వరకు ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్ 1, 59, 60 డివిజన్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి మాట్లాడారు.

### అర్హతే ప్రామాణికం.. అండగా ప్రభుత్వం..



ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడవ ఏట అడుగుపెట్టిన సందర్భంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, తమ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. కేవలం మంజూరు చేయడమే కాకుండా, ప్రతి సోమవారం పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం 'భూభారతి' చట్టం ద్వారా ధరణి కష్టాలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.

### సమస్యలకు పరిష్కార వేదిక - ప్రజా దర్బార్..

నియోజకవర్గ వ్యాప్తంగా 14 క్లస్టర్లుగా విభజించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇది 13వ క్లస్టర్ అని మంత్రి తెలిపారు. చిన్న చిన్న సమస్యలను వేదికపైనే పరిష్కరించేలా అధికారులను ఆదేశించడమే కాకుండా వారం రోజుల్లో పరిష్కరించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మూడు నెలల లోపు ప్రతి న్యాయమైన అర్జీని పరిష్కరించి తీరుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం పరిపాలనకు సంబంధించి ప్రతి శాఖను విశ్లేషించి, ప్రజలకు మేలు చేయడమే ఈ 99 రోజుల కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

### అభివృద్ధి చూపించి మళ్లీ ఓట్లు అడుగుతా..

రెండు ఏళ్ల క్రితం ఈ డివిజన్లలో రోడ్లు, కరెంటు, తాగునీటి పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలే ఆలోచించాలని మంత్రి అన్నారు. ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉందని, ఆ పనులు కూడా పూర్తి చేశాకే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతానని ఆయన స్పష్టం చేశారు. మాటలు చెప్పడం కాదు.. పని చేసి చూపించడమే తన నైజమని ఉద్ఘాటించారు.

### సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ...

200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పాటు ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు పేద ఇంటి గుమ్మానికి చేరుతున్నాయని మంత్రి తెలిపారు. విద్యార్థుల కోసం డైట్ చార్జీలను 40 శాతం, ఆడపిల్లల కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు అర్హులైన వితంతువులు, వయోవృద్ధుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, అడిషనల్ డీసీపీ రామానుజం, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారులు, ఆయా డివిజన్ల మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వలసలు..

- మునిగేపల్లి సర్పంచ్, ఐదుగురువార్డు సభ్యుల చేరిక..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)

ఖమ్మం : పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐదు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన గంగా స్రవంతి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్‌తో పాటు ఆమె వెన్నంటి గెలిచిన ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి



పొంగులేటి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు..

- పదేళ్లు రైతులను గోసపెట్టి.. ఇప్పుడు 'సోల్లు' పురాణమా?
- నాడు సంకెళ్లు వేసిన వారు నేడు కపట ప్రేమ చూపుతున్నారు..
- ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్-1 ప్రజా దర్బార్ లోమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14( అక్షరం న్యూస్)
ఏదులాపురం : పదేళ్ల అధికార దాహంలో పేదవాడిని విస్మరించి, నాడు రైతుల చేతులకు సంకెళ్లు వేసిన వారు.. నేడు రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' క్లస్టర్-1 సమావేశంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### నాడు వరి వేస్తే ఉరి.. నేడు కపట కన్నీరు..

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. నాడు అధికారంలో ఉండి వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన దొరవారు, నేడు రైతుల కోసం పోరాడుతున్నామంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. దోసెల్లో మొక్కలు పెట్టుకుని, కుండలకు పూతలు పూస్తూ ఫోటోలకు ఫోజులిస్తే ప్రజలు మోసపోరు. మీ పదేళ్ల పాలనలో అధికారులు ఏనాడూ పేదల వద్దకు రాలేదు, కానీ ఈనాడు మేమే స్వయంగా ప్రజల గడప వద్దకు వచ్చి అప్లికేషన్లు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

### విషం కక్కుతున్న విపక్షాలు..

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఒంటి నిండా విషాన్ని నింపుకొని రోడ్ల వెంట విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. మూడు నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీకు జ్ఞానం రాలేదు. కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తే మీ కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. ప్రజా దీవెనలు ఉన్నంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. హెచ్చరించారు.

### చేతల్లో చూపిస్తున్నాం..

సోల్లు పురాణం చెప్పే ప్రభుత్వం మాది కాదు.. చేతల ప్రభుత్వం. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులకు త్వరలోనే మరిన్ని శుభవార్తలు చెబుతాం. గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కాగితాలకే పరిమితం చేస్తే, మేము ఒక్క రూపాయి అవినీతి లేకుండా ?5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , 15 వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూన్‌లో వనజీవి రామయ్య స్మారక వనానికి శంకుస్థాపన..

- మంత్రి పొంగులేటి హామీ... కలెక్టర్‌కు ఆదేశాలు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)
ఖమ్మం :పర్యావరణ పరిరక్షణే శ్వాసగా, కోటి మొక్కలే ప్రాణంగా జీవించిన పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వచ్చే నెల జూన్ లో స్మారక వనానికి అంకురార్పణ చేయనున్నట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామయ్య సతీమణి జానమ్మ మంత్రిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా ఆయన సానుకూలంగా స్పందించారు. రామయ్య సేవలను స్మరించుకుంటూ జూన్‌లో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తామని, జానమ్మకు ప్రభుత్వ పింఛను అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. స్మారకం కోసం తక్షణమే స్థలాన్ని సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 'వృక్షోరక్షితి రక్షిత:' అనే నినాదాన్ని తన జీవితాంతం ఆచరించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

# పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం ..

- అశ్వారావుపేట అభివృద్ధికి జీవితాంతం కట్టుబడి ఉంటా ..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...
- ఎమ్మెల్యే జారేఆదినారాయణ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రభుత్వ హార్టికల్చర్ కళాశాలను ప్రారంభించిన అనంతరం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదిహేను జిల్లాలకు చెందిన ఆయిల్ పామ్ రైతులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు,ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమ్మేళనం ప్రారంభానికి ముందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ బృందాల నృత్యాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు, గిరిజన మహిళల హారతులతో సభా ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం రైతులు మంత్రికి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని ప్రత్యేక డిజిటల్ ప్రదర్శన రూపంలో సభలో ప్రదర్శించారు. ఆయన ప్రజా జీవితం, రైతు సంక్షేమం కోసం చేసిన పోరాటాలు, సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల అభివృద్ధి, విద్యా సంస్థల ఏర్పాటు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలను వీడియో రూపంలో చూపించగా సభలో పాల్గొన్న రైతులు, ప్రజలు హర్షధ్వానాలతో అభినందించారు.సభలో ప్రసంగించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భావోద్వేగానికి లోనయ్యారు. "గత 50 సంవత్సరాలుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా నన్ను రాజకీయంగా నడిపించిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల ఆశీస్సులు లేకపోతే నేను ఈ స్థాయికి చేరుకునే వాడిని కాదు. జీవితాంతం ప్రజలకు రుణపడి ఉంటాను" అని అన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావని, కానీ ప్రజల ప్రేమ, ఆదరణ శాశ్వతమని పేర్కొన్నారు.

అభివృద్ధే తన రాజకీయ జీవిత ధ్యేయమని స్పష్టం చేసిన మంత్రి, ఒకప్పుడు సైకిల్ కూడా వెళ్లలేని రహదారులపై నేడు ఆధునిక వాహనాలు తిరుగుతున్నాయంటే అది ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సాగునీరు, రహదారులు, విద్య, వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు చేరువ కావడం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు.గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జీఓ నెంబర్--3 కీలకపాత్ర పోషించిందని, ఆ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. గిరిజన యువత చదువులో, ఉపాధిలో ముందుకు రావాలని కోరారు.అశ్వారావుపేట ప్రాంత వ్యవసాయ సామర్థ్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన మంత్రి, "భారతదేశంలో ఎక్కడ పండే పంట అయినా అశ్వారావుపేటలో పండుతుంది. ఇక్కడి నేల ఎంతో సారవంతమైనది. రైతులు కష్టపడే స్వభావం కలిగిన వారు" అని కొనియాడారు. రైతుల ఆదాయం పెంచడం కోసం శాస్త్రీయ వ్యవసాయం, ఉద్యానవన పంటల సాగు, మార్కెట్ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. హార్టికల్చర్ కళాశాల



ఏర్పాటు వెనుక ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరిస్తూ, యువతకు ఆధునిక వ్యవసాయ విద్య అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కళాశాలలో పరిశోధనలు, ప్రాక్టికల్ శిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులకు ఉపయోగపడే కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ప్రపంచ మార్కెట్‌లో ఏ పంటకు అధిక డిమాండ్ ఉంటే రైతులు ఆ పంటను సాగు చేయాలని మంత్రి సూచించారు. మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగు చేస్తే రైతులు ఆర్థికంగా మరింత బలపడతారని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తోందని, రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అశ్వారావుపేట ప్రాంతాన్ని వ్యవసాయ రంగంలో ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తామని, ఉద్యానవన కళాశాల ఏర్పాటు ఈ ప్రాంత భవిష్యత్తును మార్చే కీలక అడుగని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సభలో పాల్గొన్న ఆయిల్ ఫెడ్ అధికారులు ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు అధిక లాభాలు వస్తాయని వివరించారు. పామాయిల్ సాగులో ఆధునిక పద్ధతులు, దిగుబడి పెంపు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పలువురు రైతులు తమ అనుభవాలను సభలో పంచుకొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ ఫెడ్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, గిరిజన నాయకులు, వివిధ గ్రామాల రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### రైతులు పండించిన ప్రతి గింజ

# ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం...

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..
- ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు..
- హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు..
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన... సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)
పాలేరు: రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జ్ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జ్ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కనగర్తి పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట



ఓదెల/ పెద్దపల్లి మే 14(అక్షరం న్యూస్)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం మెగా పిటీఎం మరియు బడి బాట కార్యక్రమం ఎంఈఓ వై రమేష్ తో పాటు గ్రామ పాలకవర్గం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించి పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించాలని అన్నారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు

ప్రభూత్వ ఆదేశాలతో. రాష్ట్ర వ్యాప్తంగా పిటీఎం మరియు బడి బాట కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందని. ఇందులో భాగంగా మొన్నటి గాజ ఫలితాల్లో 500 పైగా మార్కులు వచ్చిన దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ పాఠశాల కనగర్తి విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు గ్రామం నుండి ప్రైవేటు స్కూల్ లో చదివే విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభూత్వ బడి లో చేరవల్సింది గా కోరుతూ ప్రబూత్వం విద్య మీద తీసుకునే పెద్ద పై ప్రతి తల్లిదండ్రులకు వివరించారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యా రాణి కుమార్ ముదిరాజ్, ఉప సర్పంచ్ మచ్చ సాయి రాణి , వార్డు సభ్యులు దాసరి కుమార్, తాళ్లపెల్లి రాజ్ కుమార్ మరియు పాలక వర్గం, ఎంఈఓ వై రమేష్ , పంచాయితీ కార్యదర్శి నయీమ్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఎల్లమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొన్న హరిపురం సర్పంచ్ దంపతులు



ఓదెల/ పెద్దపల్లి మే 14(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో గీతా కార్మికుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి అభిషేకం నవగ్రహాల పూజా కార్యక్రమంలో హరిపురం సర్పంచి గ్యార వేణి విజయ నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు రేణుక ఎల్లమ్మకు నిర్వహించి పట్టు వస్త్రాలు అలంకరణ చేసి ఎల్లమ్మ తల్లి పూజా కార్యక్రమంలో పాల్గొని తల్లి ఆశీర్వాదం పొందారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తోట ఐలయ్య గౌడ్ కాసారపు చిన్న ఐలయ్య కాసారపు బిక్షపతి మహేశ్వర్ గౌడ్ తోట గట్టయ్య మల్లయ్య రమేష్ ముంజాల మల్లయ్య హరిపురం గోపరపల్లె గ్రామ మహిళలు రైతులు గౌడ సంఘం నాయకులు రేణుక ఎల్లమ్మ పూజా కార్యక్రమానికి హాజరయ్యారు

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు...

- వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ ,
- కెవికె శాస్త్రవేత్తలు పావని, ఫణి శ్రీ
- మండల వ్యవసాయ అధికారి
- మయాన మంజు ఖాన్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 వైరా ( అక్షరం న్యూస్)

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.గురువారం రోజున వైరా రైతు వేదిక కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి మయాన మంజు ఖాన్ ఆధ్వర్యంలో వైరా మండల ఎరువులు, పురుగు మందుల డీలర్స్ కి నకిలీ విత్తనాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో వైరా సహాయ వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ , కెవికె శాస్త్రవేత్తలు పావని ఫణి శ్రీ పాల్గొని దిశనిర్దేశం చేశారు.డీలర్స్ ఎవరు నకిలీ విత్తనాలను అమ్మకూడదని నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్స్ కు శాఖ పరంగా చెప్పట్టే చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు ఆయా డీలర్ ఖచ్చితంగా రైతుకు రసీదు ఇవ్వవలసిందిగా చెప్పారు. గ్రామాలలో గుడ్డ సంచులలో ప్రైవేట్ వ్యక్తులు ఎవరైనా విత్తనాలు ఎరువులు అమ్మితే సంబంధిత వ్యవసాయ అధికారికి 8977748709 నెంబర్ సమాచారం ఇవ్వాలని కోరారు. యూరియా ను అప్ ద్వారా మాత్రమే అమ్మాలని డీలర్స్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్. సైదులు మ్. రాజేష్. పి వెంకట నరసయ్య, వి కీర్తి సొసైటీ సి ఈ ఓ లు మండల డీలర్స్ కే మురళి , వై. నగేష్ , ఎస్. శ్రీనివాస రెడ్డి , గడిపూడి రామకృష్ణ, కృష్ణ , అప్పారావు , వెంకటేశ్వర రావు , అక్కిశెట్టి రామకృష్ణ, పుల్లారావు,చిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ

# వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...

- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్ల కోసం 22 వేల కోట్లు కేటాయింపు..
- హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు..
- వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ధాన్యం రవాణా కోసం వినియోగం..
- ఖమ్మం ఐడీఓసీలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)

కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబ శివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 8,575 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి సుమారు 140 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు చెప్పారు. ఇందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు సిద్ధంగా ఉంచిందని తెలిపారు.ఇప్పటి వరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 4 వేల 800 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు 45 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా హమాలీల కొరత ఏర్పడిందన్నారు. తీవ్ర ఎండల కారణంగా కూడా కొంతమంది హమాలీలు పగటి వేళల్లో పనిచేయలేక పోతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ప్రధానంగా ధాన్యం రవాణాకే వినియోగించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇసుక, సిమెంట్ తదితర రవాణాపై నియంత్రణ విధించి ధాన్యం తరలింపుకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ఈసారి పంట దిగుబడి భారీగా పెరగడంతో నిల్వ సమస్య కూడా ఎదురవుతోందన్నారు. అదనపు గోదాములు, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తేమ శాతం మించకుండా, శుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. క్వింటాల్‌కు ఐదు, ఆరు కిలోల వరకు అక్రమ కటింగ్‌లు చేస్తున్నారనే సమాచారం వస్తోందని, ఇది ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..

రైతుల సంక్షేమం కోసం అవసరమైతే ప్రభుత్వం కొంత నష్టాన్ని భరించేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందించడంతో రైతులు రికార్డు స్థాయిలో వరి సాగు చేశారని తెలిపారు. ధాన్యంతో పాటు మొక్కజొన్న కొనుగోళ్లు కూడా ప్రభుత్వం నిర్వహిస్తోందని, రైతులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. “చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది” అని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో తాలు, తరుగు, కటింగ్‌లు అసలు ఉండకూడదని ఇప్పటికే కఠిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడైనా రైస్ మిల్లర్లు అక్రమంగా కటింగ్‌లు చేస్తే ఆయా రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ..

జిల్లాలో 309 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు.ఇప్పటి వరకు 94,961 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగా, అందులో 80 వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి గోదాములకు తరలించినట్లు వివరించారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తైన రెండు రోజులలోనే రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. జిల్లాలో 167 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో పంట కోత ఆలస్యంగా ప్రారంభమైనందున ప్రస్తుతం కొనుగోళ్లు వేగం పుంజుకుంటున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల పరిమాణం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..

రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం సేకరణ జరుగు తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ..

రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం ఇదేనని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న ను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాలు రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం చివరి గింజ వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, కొత్తగూడెం ఎస్పీ బి. రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 100% హాజరు పెంచేందుకు ప్రతి

# ఒక్కరం కృషి చేయాలి సర్పంచ్ సతీష్




ఓదెల /తెలంగాణ పత్రిక (మే 14)

ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యా వారోత్సవాల సందర్భంగా బడిబాట కార్యక్రమం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి మెరుగైన విద్యను నేర్చుకోవాలి. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి మీ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోండి అని నినాదాలు చేశారు అనంతరం

### ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పిటిఎం

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల సందర్భంగా నాలుగవ రోజు వి. పద్మ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఘనంగా పేటీఎం సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ . హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది అని గత మూడు సంవత్సరాల నుండి 100% ఉత్తీర్ణత ఉన్నందున, 2026 బి27 విద్యా సంవత్సరంలో పాఠశాల నమోదు సంఖ్య 100కు చేరేలా మనందరి బాధ్యతని గత సంవత్సరం ఎన్ఎంఎంఎస్ లో ఇద్దరు విద్యార్థులకు మరియు ఈ విద్యా సంవత్సరం ఓదెల మండలంలో ఈ పాఠశాల నుండే ముగ్గురు విద్యార్థులకు ఇన్స్పైర్ అవార్డు ఎంపిక కావడం జరిగినది అని .పాఠశాల పూర్వ విద్యార్థులు మంద సాహితీ మంద వర్షిత పాఠశాలకు పాఠశాలకు సంబంధించిన మౌలిక. సదుపాయాలు మరియు విద్యాబోధన ఇంకా మెరుగు పరచాలని అన్నారు ప్రభుత్వ బడి చాలా సదుపాయాలని మీకు అందిస్తుంది. కాబట్టి అందరూ ప్రభుత్వ బడిలో చేరాలని తెలియజేశారు .అనంతరం ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన పూర్వ విద్యార్థులకు సాహితి వర్షితలకు శాలువాలతో సన్మానం చేయడం జరిగినది. తర్వాత బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య మరియు లక్ష్మణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు సిఆర్పి పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)

వైరా బస్టాండ్ లో గురువారం ప్రయాణికులకు ఎండ తీవ్రత నేపథ్యంలో రేచర్ల సైదులు భాగ్యలక్ష్మి దంపతులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఎస్సై పుష్పాల రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైదులు పెళ్లిరోజు సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఆవరణలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో రేచర్ల వెంకటేష్ , జానయ్య , రేచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులను తొలగించండి

**•మంత్రి ఉత్తమ్కు సిపిఐ వినతి**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14( అక్షరం న్యూస్)

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి త్వరితగతిన కొనుగోలు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి వినతి పత్రం -సమర్పించారు. గురువారం ధాన్యం కొనుగోలుపై సమీక్షకు ఖమ్మం కలెక్టరేట్కు వచ్చిన సందర్భంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావు నేతృత్వంలో వినతి పత్రం సమర్పించారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. గోనె సంచుల కొరత, కాంటాల్లో జాప్యం రైతులకు శాపంగా మారిందని మంత్రికి వివరించారు. మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని క్వింటాకు ఐదు నుంచి 11కేజీల వరకు కోత విధిస్తున్నారని దీనిని తక్షణం నిరోధించాలని మంత్రిని కోరారు. మొక్కజొన్నల కొనుగోలులో సైతం ఇబ్బందులను అధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు తీవ్ర జాప్యం జరుగుతుందని నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఎస్కె జానిమియా, ఏపూరి -రవీంద్రబాబు, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, దొబ్బల వెంగళరావు, మల్లికార్జున్, వరదా నర్సింహారావు, గోపాలరావు, తదితరులు ఉన్నారు.

# మేనిఫెస్టో లోని ఆరు గ్యారెంటీలను అమలుచేస్తున్నాం

**•-ఇందిరమ్మ గృహ ప్రవేశంలో పాల్గొన్న మంత్రి.**

**•కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి.**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే14/ అక్షరం న్యూస్ -:

చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో ఇందారపు భాగ్యలక్ష్మి శరత్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవంలో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టిన ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం గరీబి హటావో పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు కట్టించిందనీ. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రోల్ మోడల్ గా ఇందిరమ్మ ఇండ్ల పథకం నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే స్తోమత లేకుండా ఇల్లు కట్టించి తీరుతమన్నారు. 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యం అందిస్తుందన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డ్ లు అందించిందని నిరుపేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ఉన్న నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడింది దీంతో అక్కడక్కడ ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్లకు ధాన్యం కొనుగోలులో ఇలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వారం రోజులో సమస్యలు క్లియర్ అవుతాయి.రైతులు ఆందోళన చెందవద్దు.చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. జూన్ 2 న సెకండ్ ఫేస్ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు.అర్హత ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

# చెక్పోస్టుల వద్ద విధులను నిర్వర్తించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి





**•జూలూరుపాడు వద్ద ఏర్పాటు చేసిన.**

**•అంతర్ జిల్లా చెక్పోస్ట్ ను తనిఖీ**

**•చేసి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి పలు**

**•సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 14 (అక్షరం న్యూస్)

రాబోయే బక్రీద్ పండుగ దృష్ట్యా పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్పోస్టును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఇతర ప్రాంతాల సరిహద్దుల నుండి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని కోరారు.ఎవరూ కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదు.ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కాంగ్రెస్ వైపు ప్రజాప్రతినిధుల అడుగులు

**•బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన 19వ వార్డు కౌన్సిలర్ కీర్తి లవన్**

**•అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..**

**•ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



సూర్యాపేట మే 14(అక్షరం న్యూస్ ):

పట్టణ అభివృద్ధిలో కౌన్సిలర్లు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో 19వ వార్డు కౌన్సిలర్ కీర్తి లవన్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మూడు రంగుల జెండా కప్పి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ పోతు భాస్కర్ లు మూడు రంగుల కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల ప్రజాప్రతినిధు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీగా గా చేరుతున్నారని చెప్పారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సారథ్యంలో సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమంలో జోడెదుల్లా పరుగులు పెడుతున్నాయని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో అన్ని సమస్యలను ఇప్పటికే గుర్తించామని వాటిని పరిష్కరించేందుకు జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డిల సహకారంతో భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం కౌన్సిలర్ కీర్తి లవన్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం అధికార పార్టీతో పాటు మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సారథిలో పనిచేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం హర్షణీయమని, పార్టీపై నమ్మకం విశ్వాసంతో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దక్షిణ భారతదేశంలో నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటూ బలమైన ప్రతిపక్షంగా పనిచేస్తుంది అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, పోల గాని బాలు, గునగంటి హేమా సతీష్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, నాయకులు బొప్పని శ్రీకాంత్, 19వ వార్డు నుంచి చేరిన వారిలో నిమ్మల పురుషోత్తం, కోడి వినయ్, సతీష్, పృథ్వి, జలగం రాజు, షేక్ జావీద్, కృష్ణ, నాంపల్లి బాలు, అఖిల్, మోర అజయ్, సాయి, ఎండీ సాజిద్, కె, సందీప్, సతీష్, తదితరులు ఉన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**•1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుంది**

**• రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలి**




సూర్యాపేట మే 14(అక్షరం న్యూస్ ):

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట రూరల్ మండలంలోని కేసారం గ్రామంలోని బేతెస్థ ప్రార్థన మందిరంలో నిర్వహించిన దళిత క్రైస్తవుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశం సూర్యాపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులు దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు ప్రతి పౌరుడికి వర్తించాలని, మతం మార్చుకున్న కారణంగా దళితులకు ఎస్సీ హోదా నిరాకరించడం అన్యాయమని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని స్పష్టం చేశారు.భారత ప్రభుత్వం 2004లో మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఆ కమిషన్ 2007లో సమర్పించిన నివేదికలో దళిత క్రైస్తవులు వివక్షను ఎదుర్కొంటున్నారని స్పష్టంగా పేర్కొనడంతో పాటు వారికి ఎస్సీ హోదా కల్పించాలని సిఫార్సు చేసిందన్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఆ సిఫార్సులను అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల కారణంగా దళిత క్రైస్తవులు రాజ్యాంగ పరమైన హక్కులను కోల్పోతున్నారని తెలిపారు. ఆ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, అప్పటి వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు దళిత క్రైస్తవుల అంశంపై తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాస్టర్ సి.హెచ్. శ్యామ్ ప్రసాద్, రెవ. డా. జలగం జేమ్స్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు సామాజిక న్యాయం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. డి. జాన్ ప్రకాష్, రెవ. పంది మార్క్, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్, పిట్టల సామెల్, రెవ. సి.హెచ్. కిరణ్ కుమార్, యల్క ప్రభాకర్, మామిడి కృష్ణ, ఎన్. భాస్కర్, డి. రాజు, బాణాల సైమన్, విజయలక్ష్మి, గెర్షోము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు వాయిదాలకు హాజరు కాని వ్యక్తికి జ్యుడీషియల్ రిమాండ్

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 14: ఒక కేసులో నిందితుడైన మండలంలోని భాంజీపేటకు చెందిన సంపంగి శ్రీనివాస్ కోర్టు వాయిదాలకు సక్రమంగా హాజరు కాకపోవడంతో జనగామ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయాధికారి జి.శశి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో శ్రీనివాసు ను పోలీసులు గురువారం కోర్టులో హాజరుపర్చగా, న్యాయాధికారి నిందిత డికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు

# సమాజ హితులు ఆర్యవైశ్యులు






. మానవసేవే మాధవసేవ ఆర్యవైశ్యుల సిద్ధాంతం

సూర్యాపేట మే 14 (అక్షరం న్యూస్)

సమాజం మేలు కోరుకునే హితులు ఆర్యవైశ్యులని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది సుప్రీంకోర్టు అడ్వకేట్, రిటైర్డ్ జడ్జి, శ్రీ వాసవి సేవా సమితి జాతీయ లీగల్ అడ్వైజర్ నేరెళ్ల మాలి యాద్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 36 వ వార్డులో శ్రీ వాసవి సేవా సమితి నూతన జిల్లా కార్యాలయాన్ని శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరణలో చూపిస్తున్న కులస్తులు ఆర్యవైశ్యులని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఆర్యవైశ్యుల దక్కడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఆర్యవైశ్యుల పాత్ర వెలకట్టలేనిది అన్నారు . నిరుపేదల కష్టాలు బాధలు చూసి చదివించే మనసు ఉన్న ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందు వరుసలో ఉన్నారన్నారు. శత్రువులంటూ లేకుండా జీవనం సాగించే ఆర్యవైశ్యులు ఎందరికో ఆదర్శం అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ తమ మతం కోసం ప్రాణాలు సైతం ఇవ్వడానికి వెనకాడ బోరని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు దేవాలయాలకు తీసుకువెళ్లాలని దీని ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయం భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటుతూ వాటిని సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణపట్నం సంబంధించిన మందును 30 వేల కు పైగా కుటుంబాలకు అందించామని సందర్భంగా గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, కే శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు ఫరూక్, గౌరవ చైర్మన్ ఈగ దయాకర్ గుప్తా, జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, గౌరవ సలహాదారులు గోపారపు రాజు, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, రాచకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్ ,సోమ సుమన్, తప్సి అనిల్ కుమార్, కోటా శివ, కర్నాటి కృష్ణ , బొల్లం సురేష్ ,సభ్యులు కొండ అనిల్ కుమార్, శ్రీరంగం రాము, సోమ ధనుంజయ్, మనసాని నాగేశ్వరరావు,మిట్టపల్లి రమేష్, బెలిదే శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, చందా రాజశేఖర్ , గుడిపాటి రమేష్ వెంపటి శబరినాథ్, తల్లాడ రాము,బుక్క రమేష్, బచ్చు నీరజ, తెడ్ల పల్లవి, ఉప్పలంచు కృష్ణ,మహంకాళి సోమయ్య పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార పాదయాత్రకు స్వాగతం పలికిన బీసీ నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మే 14: మండలంలోని ఖిలాషాపూర్ లో పాపన్న నిర్మించిన కోట నుండి బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ చేపట్టిన హాలో బీసీ..ఛలో వరంగల్ బీసీ రాజ్యాధికార పాదయాత్ర గురు వారం రఘునాథపల్లికి చేరుకుంది. పాదయాత్రకు బీసీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ బీసీలందరూ బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ఐకమత్యంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం వై.కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో రాఘవేంద్ర గౌడ్ ను సన్మానించారు. కార్యక్రమంలో బండి సాయన్న, తల్వార్ తాత, సిద్ధగోని మహేష్, డాక్టర్ విధ్యారాణి, కొండ లలిత, వై.కుమార్ గౌడ్, నాగేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్లో నాణ్యమైన విద్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 14: మోడల్ స్కూల్లో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్య లభిస్తుందని వెల్ది మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాలకుర్తి శ్రీధర్ అన్నారు. మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో గురువారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పాలకుర్తి శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని తరగతులతో పాటు ఇంటర్మీడియట్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య బోధించడానికి, అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్. అమనగంటి బాలరాజు, మారపాక రాజయ్య, గుగులోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

# పసివాడి చేతులతో తండ్రికి తలకొరివి



కన్నీటి సంద్రం లో ముగిసిన నాగరాజు జీవితం..

సూర్యాపేట మే 14 (అక్షరం న్యూస్)

సూర్యాపేట : కొంతకాలంగా అనారోగ్యంతో పోరాడుతున్న పులుగుజ్జు నాగరాజు బుధవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి అకస్మాత్తుగా దూరం కావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నాగరాజు మృతివార్త తెలిసిన వెంటనే పట్టణం లోని ఎన్టీఆర్ కాలనీ లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయనను చివరిసారి చూసేందుకు పెద్ద సంఖ్యలో బంధువులు, మిత్రులు, వీధి ప్రజలు తరలివచ్చారు.గురువారం నిర్వహించిన అంత్యక్రియలు ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి. జీవితమంటే ఏమిటో కూడా తెలియని చిన్నారి కుమారుడు తన తండ్రికి సంప్రదాయం ప్రకారం తలకొరివి పెడుతుండగా అక్కడున్న వారంతా భావోద్వేగానికి గురయ్యారు. తండ్రి మృతదేహం ముందు నిలబడి ఏం జరుగుతుందో తెలియని ఆ పసివాడి అమాయక చూపులు అందరి హృదయాలను కలిచివేశాయి. ఇంత చిన్న వయసులోనే తండ్రి దూరమవడం ఆ బాలుడి దురదృష్టం అంటూ పలువురు కన్నీళ్లు పెట్టుకున్నారు.అంత్యక్రియల సమయంలో కుటుంబ సభ్యుల రోదనలు అక్కడి వాతావరణాన్ని మరింత విషాదంగా మార్చాయి. భార్య, తల్లిదండ్రులు, సోదరులు నాగరాజును తలుచుకుని బోరున విలపించారు. కుటుంబానికి అండగా ఉండే వ్యక్తిని కోల్పోవడంతో వారి బాధ వర్ణనాతీతంగా మారింది.కాలనీ పెద్దలు, స్నేహితులు కుటుంబ సభ్యులను ఓదార్చేందుకు ప్రయత్నించినా ఆ బాధను తట్టుకోవడం ఎవరికీ సాధ్యపడలేదు.నాగరాజు స్వభావం ఎంతో మృదువుగా ఉండేదని, కాలనీ లో అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవాడని కాలనీ వాసులు గుర్తుచేసుకున్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందుండి సహాయం చేసే మనస్తత్వం ఆయనదని పలువురు తెలిపారు. అందుకే ఆయన మృతితో కాలనీ వాసులు శోకసంద్రంగా మారిందని పేర్కొన్నారు.తండ్రి చితికి నిప్పంటించే సమయంలో పసివాడి చేతులను పెద్దలు పట్టుకుని కర్మకాండ చేయించిన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరిని కదిలించింది. ఆ దృశ్యాన్ని చూసిన మహిళలు, యువకులు సైతం కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. “జీవితం ఎంత అనిశ్చితమో ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది” అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.నాగరాజు మృతితో కుటుంబం మాత్రమే కాదు, కాలనీ మొత్తం ఒక మంచి మనిషిని కోల్పోయిందని కాలనీ వాసులు తెలిపారు. చివరగా గ్రామస్థులందరూ నాగరాజుకు ఘనంగా నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేని కలిసిన టీఎన్జీఓ నూతన కార్యవర్గం.

• కాంక్షలు తెలిపిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష.





పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 14/ అక్షరం న్యూస్ –:

టీఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అన్ని యూనిట్ల ఎన్నికలు మరియు జిల్లా ఎన్నికలు జరిగి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వరుసగా నాలుగవ సారి టీఎన్జీఓ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్.మరియు మొదటి సారిగా కార్యదర్శిగా ఎన్నికైన అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు మన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావును గురువారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం, అందజేశారు. అనంతరం టీఎన్జీఓ సంఘం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ వారి కార్యదర్శిగా అయిరెడ్డి సందీప్ రెడ్డి వారి నూతన కార్యవర్గంతో సహా గురువారం రోజున జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ కోయ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకూరి శంకర్ ను ప్రత్యేకంగా అభినందించి, వారి కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి తో సహా వారి కార్యవర్గాన్ని పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు అనితతో స్వప్న. సౌమ్య, శిల్ప, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, ప్రవీణ్, ప్రకాష్ లు పాల్గొన్నారు. తదుపరి జిల్లా పరిపాలన అధికారి శ్రీ ప్రకాష్ గారిని కలిసి సన్మానించి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

•బీసీ జేఏసీ చైర్ పర్సన్ దాసరి ఉష

•జీవన్ రెడ్డిని కలిసిన దాసరి ఉష బృందం




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 14/ అక్షరం న్యూస్ –:

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ సభ్యత్వ ఇన్చార్జి జీవన్ రెడ్డిని పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గురువారంమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో ఆమెతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో జీవన్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని, ఆయన నాయకత్వంలో క్షేత్రస్థాయిలో పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలోనూ ఆయన అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. జీవన్ రెడ్డిని కలిసిన వారిలో బీఆర్ఎస్ సర్పంచులు మచ్చ అరుణ నాగరాజు, బుషి సదాశివ రెడ్డి,గ్రామ అధ్యక్షులు రావుల స్వామి గౌడ్, దాడి ఐలయ్య,ఉప సర్పంచ్ లోనే సదయ్య, ఉపాధ్యక్షులు పిట్టల సది, యూత్ ప్రెసిడెంట్లు కలవేన మహేష్, కలవేన రాము,ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ ప్రెసిడెంట్ మచ్చ రాహుల్,స్వేరో జిల్లా ప్రెసిడెంట్ మల్లారపు మహేందర్,కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, కామిడి రవీందర్ రెడ్డి, కాసర్ల హనుమంత రెడ్డి, వార్డు సభ్యులు శ్రవణ్, మీడియా ఇన్చార్జి అబ్దుల్ మాలిక్,మహేందర్, హరీష్, ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ నాయకులు ఉమాపతి, పవన్, అవినాష్, అక్షయ్, గణేష్, సంజయ్, రాహుల్, అశోక్, రమేష్, అజీమ్, సాగర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

## ఒకే వర్గానికి ఇళ్లు కేటాయించడం అన్యాయం

• తక్షణమే వాటిని వెనక్కి తీసుకోవాలి.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 14: అక్షరం న్యూస్: ఒకే వర్గానికి ఇళ్ల కేటాయింపులు అన్యాయం, వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. నిజమైన లబ్దిదారులకు స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూం కేటాయించాలని డిమాండ్ చేశారు. శంకర్ పల్లి పట్టణంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపుల విషయంలో వివాదం నెలకొన్న విషయం విధితమే. ఇళ్లను ప్రత్యేకంగా ఒక కాంగ్రెస్ పార్టీ వర్గానికి కేటాయించడం చట్టవిరుద్ధం మరియు అప్రజాస్వామికమని ఆరోపిస్తూ గురువారం శంకర్ పల్లి మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కేటాయింపుల కారణంగా పట్టణ ప్రజలు అయోమయానికి గురయ్యారని, అందరికీ సమానంగా లభించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒకే వర్గానికి పరిమితం చేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన పేదలకు ఇల్లు కేటాయించాలని అన్నారు. కాబట్టి ఇప్పటివరకు ఇచ్చిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట/మే 14/అక్షరం న్యూస్ :- జగిత్యాల మండలంలోని ఎర్రవెల్లి గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వల్లంపట్ల గ్రామ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పర్శరాము (35)అనే వ్యక్తి మాల విరమణ కోసం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినాడు. సమాచారం అందుకున్న జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సంఘటన స్థలానికి పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శంకర్‌పల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు బెదిరింపులు

**మాజీ సూపర్‌వైజర్ హరిదాస్‌పై కార్మికుల ఆందోళన.**




రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 14: అక్షరం న్యూస్ –:

శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మాజీ సూపర్‌వైజర్ హరిదాస్ తీవ్రంగా వేధిస్తున్నాడని కార్మికులు ఆరోపించారు. కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేయడం, ప్రైవేట్ వాహనాలను తీసుకువచ్చి పనుల్లో ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడినట్లు తెలిపారు.హరిదాస్ లంచం తీసుకున్నట్లు ఆధారాలు బయటపడడంతో మున్సిపల్ కమిషనర్ హెచ్చరించగా ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోయాడని కార్మికులు పేర్కొన్నారు. అయితే తన ఉద్యోగం పోవడానికి కార్మికులే కారణమంటూ వారిని చంపేస్తానని బెదిరిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటోటిప్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కలమడుగు రాజేందర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సంబంధిత వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రేణు, శేషు, డబ్బాల కృష్ణ, రాజు, మహేందర్, శివ, నందు, నాగేష్, శ్రీను, రవి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపైనే బైక్ పార్కింగ్ బస్సుల రాకపోకలకు అంతరాయం.

- •ముల్కనూర్ బస్టాండ్ చౌరస్తాలో ట్రాఫిక్ అరాచకం..
- •అధికారుల నిర్లక్ష్యమే కారణం.. ప్రజల ఆగ్రహావేశం..
- •ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల ఘోర వైఫల్యం..



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే14/అక్షరం న్యూస్ –:హన్మకొండ జిల్లా

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ చౌరస్తా రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలతో అస్తవ్యస్తంగా మారుతోంది.బస్టాండ్ ఎదురుగా ఉన్న హోటళ్లు,వ్యాపార దుకాణాల వద్ద వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలను నడిరోడ్డుపైనే ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడంతో ప్రధాన రహదారి పూర్తిగా ఇరుకుగా మారింది.ముఖ్యంగా బస్ మూలవైపు బైకులు అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో ఆర్టీసీ బస్సులు,ఇతర భారీ వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో ఈ చౌరస్తాలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసార్లు వాహనాలు ఎదురెదురుగా నిలిచిపోవడంతో రోడ్డంతా పూర్తిగా బ్లాక్ అవుతున్న పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంత తీవ్ర సమస్య నెలకొన్నప్పటికీ ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతంలో ఒక్క ట్రాఫిక్ కానిస్టేబుల్ కూడా కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.అక్రమ పార్కింగ్‌పై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, కొంతమంది వ్యాపారుల యజమాన్యం కూడా పోలీసులు మౌనం పాటిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదే పరిస్థితి కొనసాగితే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ముల్కనూర్ బస్టాండ్ చౌరస్తా వద్ద ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించి.అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాద బాధిత యువకుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**•ఉదారత చాటుకున్న శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థులు.**

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 14/అక్షరం న్యూస్ –:

హన్మకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన అబిలాష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో అతని మెదడులో రక్తం గడ్డకట్టడంతో పాటు పక్కటెముకలు, నడుముకు తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

అబిలాష్ కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉందని తెలుసుకున్న శ్రీ సరస్వతి శిశుమందిర్ 2004-2005 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.32 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కుటుంబ సభ్యులు పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు. కష్టకాలంలో తోటి వ్యక్తికి సహాయం చేయడం గొప్ప విషయమని వారి సహకారం బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.





# సామూహిక వివాహాలు తొమ్మిది జంటలకు ఘనంగా పెళ్లి వేడుకలు





**•.బద్దం జ్యోతి రెడ్డి గార్డెన్‌లో వైభవంగా సామూహిక వివాహాలు.. పాల్గొన్న వనవాసి కళ్యాణ ఆశ్రమం నేతలు.**

**•.సమాజంలో అసమానతలు తొలగించడంలో సామూహిక వివాహాల పాత్ర కీలకం: కొరివింద రాంచంద్రయ్య.**

రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 14: అక్షరం న్యూస్ :

సామాజిక సమరసత (సా.స.స) శంకర్‌పల్లి ఖండ్ ఆధ్వర్యంలో బద్దం జ్యోతి రెడ్డి గార్డెన్‌లో సామూహిక వివాహ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది జంటలకు సంప్రదాయబద్ధంగా, వైభవోపేతంగా వివాహాలు జరిపించారు. వివాహ వేడుకల్లో పెద్ద ఎత్తున హిందూ బంధువులు, స్థానిక ప్రజలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ సా వ ఝా వి ా క వివాహాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొరివింద రాంచంద్రయ్య (వనవాసి కళ్యాణ ఆశ్రమం) హాజరై ప్రధాన వక్తగా ఉపన్యసించారు. సమాజంలో అసమానతలు, అంతరాలను తొలగించడంలో ఇటువంటి సామూహిక వివాహ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. హిందూ సమాజం అంతా ఒక్కటిగా నిలబడి దేశ అభివృద్ధికి దోహదపడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. సామాజిక సమరసత భావనను గ్రామ గ్రామాన విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు.సా.స.స ప్రాంత మహిళా కన్వీనర్ రుక్మిణి మాట్లాడుతూ, సమాజంలో అంతరాలు తగ్గించడంలో సామాజిక సమరసతదంసంస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలంటే తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని ఆమె వివరించారు. యువత మంచి విలువలతో పెరగాలంటే కుటుంబ పెద్దలు మార్గదర్శకులుగా నిలవాలని పేర్కొన్నారు. సామాజిక సమరసత భావన ప్రతి ఇంటికి చేరితే సమాజంలో శాంతి, ఐక్యత పెరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో అజయ్ శర్మ (ప్రాంత ధర్మాచార్య సహ ప్రముఖ్), పాపిరెడ్డి దామోదర్ రెడ్డి (సా.స.స పాలమూరు జిల్లా ఉపాధ్యక్షులు), శంకర్‌పల్లి కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. వధూవరులకు ఆశీర్వచనాలు అందిస్తూ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించారు. సామూహిక వివాహాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గుతుందని, సమాజంలో సమానత్వ భావన మరింత బలపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులకు స్థానికుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

# ఫతేపురంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్



**రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం త్వరలో ప్రారంభం.. పేదలకు ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.**

రంగారెడ్డి :శంకర్పల్లి :మే 14: అక్షరం న్యూస్ –:

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఫతేపురం 8వ వార్డులో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మానెమ్మ, టంగుటూరి తులసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఆశాజ్యోతి లాంటిదని అన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా మున్సిపాలిటీ కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇంటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం కానుందని, అందులో మరింత మందికి లబ్ధి చేకూరేలా చర్యలు చేపడతామని చెప్పారు. పేదలకు ఇల్లు ఉండటం కేవలం ఒక వసతి మాత్రమే కాకుండా వారి కుటుంబ భవిష్యత్తుకు బలమైన ఆధారమని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకుని అవకాశాన్ని పొందాలని చైర్‌పర్సన్ సూచించారు.అలాగే ఫతేపురం 8వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్. ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపేందుకు మున్సిపాలిటీ పాలన కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్, 8వ వార్డు కౌన్సిలర్ పీచరి అఖిల యాదవ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిపల్లి యాదయ్య గౌడ్, సుక్క రెడ్డి, ఈ. బాలకృష్ణ రెడ్డి, ఎస్. రాజశేఖర్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, ఎస్. సంజీవ, రాజేష్, సిహెచ్. పవన్ కుమార్ తదితరులు హాజరై కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక ప్రజలు చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరుతుండటం ఎంతో ఆనందకరమని పలువురు స్థానికులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారం వల్ల పేద కుటుంబాల్లో స్థిరత్వం పెరుగుతుందని, పిల్లల భవిష్యత్తు మరింత భద్రంగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి విజయవంతంగా ముగిసింది. ఫతేపురం ప్రాంతంలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగనున్నాయని నాయకులు తెలిపారు.

# మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలుకు రైతుల ధర్నా.

**-వంతడుపుల బ్రిడ్జిపై బైఠాయింపు.. వంటావార్పుతో నిరసన.**

రాజన్న సిరిసిల్ల /ఇల్లంతకుంట/మే 14/అక్షరం న్యూస్ :– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద గురువారం రైతులు భారీ ఆందోళన చేపట్టారు. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో రైతులు రోడ్డుపై బైఠాయించారు. నిరసనలో భాగంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పంట కోత పూర్తయినా కొనుగోళ్లపై స్పష్టత లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కలెక్టర్, ఎమ్మెల్యే సంఘటన స్థలానికి వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించబోమని రైతులు స్పష్టం చేశారు. రైతుల ధర్నాతో కొంతసేపు రాకపోకలకు



అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. శాంతియుతంగా ఆందోళన కొనసాగించాలని సూచిస్తూ పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు..

## ఎమ్మెల్యే సహకారంతో కళాశాల నూతన భవనానికి నిధులు సమకూరుస్తాం

- కళాశాల భూములను పకడ్బందీగా పరిరక్షిస్తాం.
- యూజీసీ భవనాన్ని బాలికల హాస్టల్‌గా మార్చేందుకు కృషి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 14 / అక్షరం న్యూస్ –:: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో కళాశాల నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూరుస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పూర్ణచంద్ర రావు అధ్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. కళాశాల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడటంతో పాటు, ప్రస్తుత భవనాలను విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా తరగతి గదులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. యూజీసీ నిధులతో నిర్మించిన భవనాన్ని బాలికల హాస్టల్‌గా వినియోగించుకునేలా తక్షణమే అనుమతులు పొందాల్సిన అవసరం ఉందని, భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు సందీప్, కార్యదర్శి కాసుల వెంకట్, సి పి ఓ సంజీవరావు, అబ్దుల్ రబ్, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, రామస్వామి, పాత్రికేయులు నాగాచారి, లోగాని శ్రీనివాస్, తారక రామారావు, రాజేష్, రవి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు



**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 14/ అక్షరం న్యూస్ –:

ఏన్నో ఆశలతో నీట్ రాసిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని బిఎస్పి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పేపర్ లీక్ అవడం అంటే దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల శ్రమ బూడిదలో పోసిన పన్నీరు అని సంబంధిత మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, మందమర్రి మండల అధ్యక్షులు ఎం.డి, రహీం బాబా, పట్టణ నాయకులు అయిల్ల లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే అన్నక్యాంటీన్ల లక్ష్యం

**పురపాలక శాఖ మంత్రి నారాయణ**

విజయవాడ,మే14 :పేదలకు నాణ్యమైన భోజనం అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం' అని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రజలు ఎంత కోరినా అన్న క్యాంటీన్లను మూసివేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ల నిర్వహణలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. కృష్ణలంక, రాణిగారితోటలోని అన్న క్యాంటీన్లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. రూ.5 చెల్లించి టోకెన్ తీసుకున్న మంత్రి.. అందరితో కలిసి భోజనం చేశారు. ఆయనతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర ఉన్నారు. అనంతరం క్యాంటీన్లలో ప్లేట్లు శుభ్రపరిచే విధానం, ఆహారం వడ్డించే ప్రాంతాల్లో పరిశుభ్రత, మినరల్ వాటర్, కూలర్లు, దోమతెరలు, ప్రత్యేక పార్కింగ్ వంటి సదుపాయాలను మంత్రి పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలను నేరుగా అడిగి ఆహారం నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. 'అన్న క్యాంటీన్లలో పరిశుభ్రమైన వాతావరణంలో ఎంతో రుచికరమైన ఆహారం అందిస్తున్నారు. వారానికి ఒకరోజు మున్సిపల్ కమిషనర్లు స్వయంగా భోజనం చేసి నాణ్యతను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లోనూ కొత్తగా అన్న క్యాంటీన్లు ప్రారంభించామని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు 3.5 లక్షల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారని మంత్రి నారాయణ వెల్లడించారు.

## చర్మం యవ్వనంగా ఉండాలని వీటిని తీసుకుంటున్నారా.. అయితే జాగ్రత్త..



ఇటీవలి కాలంలో కొల్లాజెన్ సప్లిమెంట్లు చాలా ప్రాచుర్యం పొందాయని చెప్పవచ్చు. మెరిసే చర్మం, బలమైన జుట్టు, గోర్లు, కీళ్ల ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఉపయోగిస్తున్నారు. కానీ కొల్లాజెన్ పౌడర్లు, డ్రింక్స్ లేదా క్యాప్సూల్స్ వాడే ముందు వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ అనే ప్రోటీన్ ను శరీరం సహజంగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం, ఎముకలు, టెండన్స్, కార్టిలేజ్ నిర్మాణాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకునే ముందు కొన్ని ప్రమాదాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మెరైన్ కొల్లాజెన్ (చేపల నుండి పొందేది) తరచుగా చేపల వాసన లేదా రుచి కలిగి ఉంటుంది. ఇది చాలా మందికి ఇష్టం లేకపోవచ్చు. అలాగే కొందరికి అలర్జీ రియాక్షన్లు కూడా కలగవచ్చు.

### జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం..

వయస్సు పెరిగే కొద్దీ సహజ కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల ముడతలు, కీళ్ల నొప్పి, చర్మం వదులుగా అవ్వడం జరుగుతుంది. అందుకే చాలా మంది కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగిస్తూ ఉంటారు. కానీ ఇవి పూర్తిగా సురక్షితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లను ఉపయోగించడం ద్వారా కొన్ని సమస్యలు కూడా కలుగుతాయని వారు చెబుతున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకున్న తర్వాత కొందరికి కడుపు ఉబ్బరం, కడుపు నిండుగా అనిపించడం, హార్ట్‌బర్న్, వాంతులు వంటి సమస్యలు రావచ్చు. ఇవి సాధారణంగా తేలికపాటి సమస్యలే అయినప్పటికీ అసౌకర్యంగా ఉంటాయి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపించవచ్చు. కొల్లాజెన్ ఉత్పత్తులు కొందరిలో అలర్జీలను కూడా కలిగిస్తాయి. కొల్లాజెన్ సప్లిమెంట్లు సాధారణంగా జంతు ఉత్పత్తుల నుంచి తయారు అవుతాయి. ముఖ్యంగా చేపలు లేదా షెల్‌ఫిష్ నుంచి తీసే మెరైన్ కొల్లాజెన్ వలన సీఫుడ్ అలర్జీ ఉన్నవారికి ప్రమాదం ఉంటుందని చెప్పవచ్చు. వీటిని ఉపయోగించడం వల్ల దురద, చర్మంపై దద్దుర్లు, గొంతులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

### ప్రోటీన్ మోతాదు పెరిగే ప్రమాదం..

అలాగే తయారీ విధానం, ముడి పదార్థాన్ని బట్టి కొల్లాజెన్ సప్లిమెంట్లలో కొద్దిగా భారీ లోహాలు ఉండే అవకాశం ఉంది. మంచి బ్రాండ్లు భద్రతా ప్రమాణాలు పాటించినప్పటికీ, నాసిరకం ఉత్పత్తులు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అదే విధంగా కొల్లాజెన్ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల రోజువారీ ప్రోటీన్ మోతాదు పెరుగుతుంది. ఇది అందరికీ మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారికి లేదా ఇప్పటికే ఎక్కువ ప్రోటీన్ తీసుకుంటున్నవారికి ఇది ఒత్తిడిని కలిగించవచ్చు. ఇక చర్మం మెరుగుపడటం లేదా కీళ్ల ఆరోగ్యం కోసం కొల్లాజెన్ ఉపయోగపడుతుందని చెప్పినా, దీనికి సంబంధించిన శాస్త్రీయ ఆధారాలు మిశ్రమంగా ఉన్నాయి. కొంతమంది వ్యక్తులకు మాత్రమే స్వల్ప ప్రయోజనం కనిపించవచ్చు. ఇది వృద్ధాప్యానికి పూర్తిస్థాయి పరిష్కారం కాదని వైద్యులు సూచిస్తున్నారు. కొల్లాజెన్ సప్లిమెంట్స్ ను వాడడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. కేవలం సప్లిమెంట్స్ పైనే ఆధారపడకుండా సహజంగా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే మార్గాలను కూడా వారు తెలియజేస్తున్నారు.

### ఈ ఆహారాలను తీసుకోవాలి..

విటమిన్ సి ఎక్కువగా ఉన్న నిమ్మకాయలు, బెర్రీలు, బెల్ పెప్పర్లు వంటి ఆహారాలను తీసుకోవాలి. గుడ్లు, చేపలు, పప్పులు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. వీటితో పాటు ఎక్కువగా సూర్యకిరణాలు చర్మంపై పడకుండా చర్మాన్ని రక్షించుకోవాలి. పొగ తాగడం మానేయాలి. సరైన నిద్ర, వ్యాయామం ద్వారా సహజంగానే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చు. కొల్లాజెన్ సప్లిమెంట్లు కొంతవరకు ప్రయోజనం ఇవ్వవచ్చు కానీ అవి అందరికీ అవసరం పడవని వీటిని వాడడం వల్ల జీర్ణ సమస్యలు, అలర్జీలు వంటి సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి సప్లిమెంట్స్ ను ప్రారంభించే ముందు వైద్యుడి సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా సహజంగా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చని వారు తెలియజేస్తున్నారు.

## మహిళలు తరచూ స్ట్రెంగ్త్ ట్రెయినింగ్ వ్యాయామాలు చేస్తే.. ఎన్నో లాభాలు..

చాలా మంది మహిళలు వ్యాయామం విషయంలో ప్రధానంగా కార్డియోపై ఎక్కువగా దృష్టి పెడతారు. త్వరగా బరువు తగ్గాలంటే కార్డియో మంచిదని, వెయిట్ ట్రైనింగ్ చేస్తే శరీరం స్థూలంగా కనిపిస్తుందని ఒక సాధారణ అపోహ చాలా మందిలో ఉంది. కానీ వాస్తవానికి స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మహిళలకు ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కేవలం కొవ్వు తగ్గించడమే కాకుండా శరీరాన్ని లోపల నుంచి బలపరుస్తుంది. ఆరోగ్యం, ఫిట్‌నెస్ విషయానికి వస్తే కార్డియో కంటే స్ట్రెంగ్త్ ట్రైనింగ్ కు ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. వయస్సు 20 నుంచి 60 ఏళ్ళు, ఎంతైనా సరే.. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ తప్పనిసరి. జిమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఇది శరీరాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వల్ల మహిళలకు కలిగే ప్రయోజనాల గురించి కూడా వారు తెలియజేస్తున్నారు. మహిళలకు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ఎందుకు ముఖ్యమైనది, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఎముకలు బలంగా మారుతాయి..

స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ద్వారా కండరాలుపెరుగుతాయి. దీని వల్ల బేసల్ మెటాబాలిక్ రేట్ పెరుగుతుంది. అంటే విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఎక్కువ కాలరీలు ఖర్చవుతాయి. కార్డియో కేవలం వ్యాయామ సమయంలో మాత్రమే కాలరీలు బర్న్ చేస్తుంది. అలాగే మహిళల్లో వయస్సు పెరిగే కొద్దీ, ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత ఆస్టియోపొరోసిస్ ప్రమాదం పెరుగుతుంది. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ ఎముకల సాంద్రతను పెంచి ఎముకల ప్రమాదాలను తగ్గిస్తుంది.

## పిల్లల గదిలో ఏసీ ఉష్ణోగ్రత ఎంత ఉండాలో తెలుసా?



ఈ రోజుల్లో చాలా ఇళ్లలో పిల్లలు కూడా ఏసీ గదుల్లోనే నిద్రపోతున్నారు. అయితే ఏసీని సరిగ్గా వాడకపోతే, అది పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే తల్లిదండ్రులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.

### గది ఉష్ణోగ్రత ఎంత ఉండాలి?

పిల్లల గదిలో ఉష్ణోగ్రత 23°C - 27°C మధ్య ఉండటం మంచిది. చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉంటే జలుబు, దగ్గు, అలర్జీ సమస్యలు రావచ్చు. గాలి నేరుగా తగలకుండా చూడండి. ఏసీ గాలి పిల్లలపై నేరుగా పడకూడదు. ఇది చర్మం, శ్వాసకు ఇబ్బందులు కలిగించవచ్చు.

### సరైన దుస్తులు అవసరం

పిల్లలకు తేలికైన, సౌకర్యవంతమైన బట్టలు వేయాలి. శరీరం పూర్తిగా కప్పేలా ఉండాలి. ఎప్పుడూ ఏసీ ఆన్‌లో ఉంచొద్దు. 3-4 గంటలకొకసారి ఏసీ ఆపడం మంచిది. కొంతసేపు గదిలో సహజ గాలి రావడం అవసరం. ఆస్తమా ఉన్నవారు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు, చర్మ అలర్జీలు ఉన్నవారు, జ్వరం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఈ పరిస్థితుల్లో ఉన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు ఏసీ గదిలో నిద్రపోవడం తప్పు కాదు. కానీ సరైన ఉష్ణోగ్రత, గాలి దిశ, దుస్తులు వంటి విషయాలు జాగ్రత్తగా చూసుకుంటేనే వారు ఆరోగ్యంగా ఉంటారు. చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద సమస్యలను నివారించవచ్చు.

## సాలీడు కాటు ప్రమాదకరమైందా.. సాలీడు కాటు వేస్తే ఏమవుతుంది..?



సినిమాలో పీటర్ పార్కర్ ఒక స్పైడర్ కాటు వల్ల సూపర్ పవర్స్ పొందాడు. కానీ నిజ జీవితంలో మాత్రం స్పైడర్ బైట్ ప్రమాదకరంగా మారవచ్చు. Chris Keegan అనే యూకే వ్యక్తికి జరిగిన ఘటనే దీనికి ఉదాహరణ. అతని చేతిపై ఉన్న చిన్న కాటును మొదట పట్టించుకోలేదు. తర్వాత అది ఎర్రగా మారడంతో మెడిసిన్ తీసుకున్నాడు. కానీ పరిస్థితి క్రమంగా క్షీణించడం మొదలు పెట్టింది. చేయి వాపులకు గురై, ఊదా రంగులోకి మారి, బౌలింగ్ బాల్ సైజ్‌కి చేరింది. చివరకు ఆసుపత్రికి వెళ్లగా, ఇన్ఫెక్షన్ వ్యాపించకుండా ఉండేందుకు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. సాధారణంగా సాలీడు కాట్లు హానికరం కావు. చాలా సందర్భాల్లో వాటిని అందరూ అస్సలు గమనించకపోవచ్చు. కానీ కొందరిలో చర్మం ఎర్రబారడం, నొప్పి, వాపు, చర్మంపై పుండ్లు వంటి లక్షణాలు కనిపించవచ్చు. వైద్యుల ప్రకారం నిజంగా సాలీడు కాటు వేసిందో లేదో కచ్చితంగా చెప్పడం కూడా కష్టమని సాలీడు కాటును చూసినప్పుడే దానిని నిర్ధారించవచ్చునని వారు చెబుతున్నారు.

### కొన్ని రకాల సాలీడ్లు మాత్రమే ప్రమాదకరం..

ప్రపంచంలో కొద్ది రకాల సాలీడ్లు మాత్రమే మనుషులకు ప్రమాదకరం. వాటిలో విడో స్పైడర్, రెక్లూస్ స్పైడర్ వంటి కొన్ని జాతుల సాలీడులకు మాత్రమే మనుషులను గాయపరచగలిగేంత పెద్ద కోరలు ఉంటాయి. సాధారణ స్పైడర్ కాటు వేసిన చోట చర్మం ఎర్రగా మారడం, వాపు, దురద, నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ విడో స్పైడర్ కాటు లక్షణాలు అయితే 1-3 రోజుల వరకు కనిపిస్తాయి. కాటు చుట్టూ నొప్పి, వాపు ఉంటుంది. ఇది పొట్ట, వెన్ను, ఛాతికి వ్యాపించవచ్చు. పొత్తి కడుపు బిగువుగా ఉండడం లేదా తీవ్రమైన కండరాల నొప్పులు ఉంటాయి. వాంతులు, వికారం, వణుకు, చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే సాలీడు కాటుకు చికిత్స ఎలా చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### ప్రథమ చికిత్స ఇలా చేయాలి..

చాలా సందర్భాల్లో ఇంట్లోనే ఫస్ట్ ఎయిడ్‌తో చికిత్స చేయవచ్చు. సాలీడు కాటు వేసిన చోట గోరువెచ్చని నీటితో, సబ్బుతో కడగాలి. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా యాంటీ బయోటిక్ క్రీమ్ రాయాలి. కాటుకు గురైన చోట ఐస్ ప్యాక్ పెట్టి వాపు తగ్గించాలి. దురద, వాపు తగ్గేందుకు యాంటీ హిస్టమిన్ మందులు తీసుకోవచ్చు. నొప్పి ఉంటే ఐబుప్రోఫెన్ లేదా పారాసిటమాల్ తీసుకోవచ్చు. అయితే కొన్ని సందర్భాల్లో స్పైడర్ కాటు తీవ్రమవుతుంది. కాటు వేసిన చోట సమస్యలు తలెత్తుతాయి. బ్రౌన్ రెక్లూస్ సాలీడు కాటు వల్ల కణజాల క్షయం చెందిన గాయాలు సాధారణంగా కనబడతాయి. చర్మ కణజాలం నశిస్తుంది. పుండ్లు, బొబ్బలు రావడం జరుగుతుంది. ఇవి నెమ్మదిగా మానిపోవడం, మచ్చలు పడటం కూడా జరుగుతుంది.

### ఈ లక్షణాలు కనిపిస్తే అలర్ట్ అవ్వాలి..

కాటు వేసిన చోట ఎరుపు చీము లేదా పసుపు రంగు స్రావం కనిపిస్తే ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అత్యల్ప సందర్భాల్లో ప్రమాదకరమైన స్పైడర్ కాటు చిన్నారులకు ప్రాణాపాయం కలిగించవచ్చునని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా స్పైడర్ కాట్లు చిన్నవే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో అవి తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారి తీస్తాయి. కనుక కాటు వేసిన చోట వాపు పెరగడం, నొప్పి ఎక్కువవడం, రంగు మారడం వంటి లక్షణాలను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. సాలీడు కాటును అన్నిసార్లు తేలికగా తీసుకోకూడదు. చిన్న సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని, సమయానికి చికిత్స తీసుకుంటే పెద్ద ప్రమాదాన్ని నివారించవచ్చునని వైద్యులు చెబుతున్నారు.

# జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు

- తనకుమంచి స్నేహితుడని అంటూ పొగడ్తలు
- ఇరు దేశాల మధ్య శిఖరాగ్ర సదస్సులో ట్రంప్

బీఇంగ్,మే14 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య గురువారం బీజింగ్‌లో ఉన్నత స్థాయి సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాల బృందాలను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్ చైనా అధినేతపై ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్‌ను కలవడం తనకు గౌరవమని, ఆయన తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. ఇరు దేశాలకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. 'మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పొరపొచ్చాలు వచ్చినప్పుడు కూడా మాట్లాడుకుని త్వరగా పరిష్కరించాము. మీరు ఒక గొప్ప నాయకుడు. ఇలా నేను మిమ్మల్ని ప్రశంసించడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ నేను ఉన్నది ఉన్నట్టు చెబుతున్నాను. చైనా, అమెరికాలు కలిసికట్టుగా అద్భుత భవిష్యత్తువైపు అడుగులు వేస్తున్నాయి ' అని ట్రంప్ అన్నారు. ఈ పర్యటన కోసం తాను అమెరికాకు చెందిన అత్యుత్తమ వ్యాపారవేత్తలను తీసుకొచ్చానని కూడా ట్రంప్ చెప్పారు. వారందరికీ చైనా అధినేత అంటే గౌరవమని చెప్పారు. ఇదే అతిపెద్ద శిఖరాగ్ర సమావేశమని కూడా వ్యాఖ్యానించారు.

ఇక ఈ సమావేశాల ప్రారంభంలో చైనా అధినేత జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని అభిలషించారు. చైనా-యూఎస్ బంధం స్థిరంగా ఉండాల్సిన ఆవశ్యకత గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం దృష్టి తమ రెండు దేశాలపైనే ఉందని అన్నారు. గత శతాబ్దంలో చూడని మార్పులు ప్రస్తుతం జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయంగా అల్లకల్లోల పరిస్థితులు ఉన్నాయని, ప్రపంచం నాలుగు రోడ్ల కూడలిలో ఉందని అభిప్రాయపడ్డారు. చైనా, యూఎస్‌లు తమ దౌత్య బంధంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలని కూడా వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎన్‌విడియా సంస్థ సీఈఓ జెన్సన్ హువాంగ్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ పాల్గొంటున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఇరాన్ యుద్ధం, టెక్నాలజీతో పాటు తైవాన్ అంశంపై కూడా చర్చించేందుకు ట్రంప్ చైనాలో పర్యటిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాసింజర్ విమానాలను చైనాకు మరింతగా ఎగుమతి చేసేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు.

## భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల

### ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ



భద్రాద్రి కొత్తగూడెం,మే14 భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

### 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం

విశాఖపట్నం,మే14 నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు ఈ నెల 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండమాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకాశం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఈనెల 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరిం

## ఉపాధి హామీ ద్వారా 137.97 లక్షల పనిదినాలు

విజయనగరం,మే14: జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 137.97 లక్షల పనిదినాలు కల్పించినట్టు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పనిదినాలకు సంబంధించి వేతనాల రూపంలో రూ.310.31 కోట్లు చెల్లింపులు వారి ఖాతాల్లో వేసినట్టు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జనరేట్ చేసిన మెటీరియల్ మొత్తం విలువ రూ. 173.60 కోట్లు కాగా.. జనవరి నెల వరకు రూ.71.67 కోట్లు చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా పెండింగ్ ఉన్న రూ. 101.93 కోట్లు త్వరలోనే లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామన్నారు.

# కాన్వాయ్‌ల కార్లు తగ్గితే పొదుపు కాదు !



న్యూఢిల్లీ,మే14 అధికార పార్టీ నేతల విన్యాసాలు మొదలయ్యాయి. చమురు సంక్షోభం దృష్ట్యా ఖర్చులు తగ్గించుకోవాలని, వర్క్ ఫ్రమ్ మోమ్ పెరగాలని, బంగారం కొనొద్దని ఇలా..ప్రధాని పలు సూచనలు చేశారు. వాటిని బిజెపి పాలిత రాష్ట్రాల సిఎంలు, ఎన్‌డిఎ పాలిత సిఎంలు స్వాగతించారు. ఇందులో కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను మాత్రమే తగ్గించారు. ప్రధాని కూడా కాన్వాయ్ తగ్గించారు. నిజానికి రాజకీయంగా దుబారా ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఓ వైపు విమాన ఇంధన ధరలు పెంచడంతో విమానాలను రద్దు చేస్తున్నారు. ఇది సామాన్యులపై పెనుభారం మోపుతోంది. విదేశీయానం అంటే ప్రజలు ఎంజాయ్ చేయడానికి వెళ్లడం లేదు. తమ పిల్లల దగ్గరకు వెళ్లాలన్న తల్లిదండ్రులకు వియారన టిక్కెట్ ధరలు తడిసి మోపెడు అవుతున్నాయి. వీటిని ఆదా చేసేందుకు ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కాన్వాయ్‌ల తగ్గింపుతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాదు. ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా ఉన్న వందలాది పతకాలు, రాజకీయ పార్టీల ఖర్చులు వంటివి తగ్గాలి. శాసనమండళ్లతో పెద్దగా పనిలేదు. జడ్పీటిసి, ఎంపిటిసిలతో పెద్దగా పనిలేదు. వీటిని తగ్గించాలి. ప్రజాప్రతినిధులు రెండేసి పెన్షన్లు తీసుకుంటున్నారు. ఈ పెన్షన్లను పూర్తిగా రద్దు చేయాలి. ఈ ఖర్చు ఎంతో లెక్క కట్టాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోన్న వేళ ఎక్కడ ఖర్చులు తగ్గించాలో మోడీ చెబితే బాగుంటుంది. ఆచరిస్తే మరీ మంచిది. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజాప్రతినిధులు ప్రజల డబ్బుతో విలాసాలు చేస్తున్నారు. దీనిపై ప్రధాని మోడీ దృష్టి సారించాలి. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్న తీరును చూస్తున్నాం. వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయి విలువ పతనం కొనసాగడం, ద్రవ్యోల్బణం అడ్డు అదుపులేకుండా పెరగడం, అంతర్జాతీయంగా ముడి చమురు ధరల పెరుగుదల, ఇవన్నీ కలిపి దేశ ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ క్రమంలో దేశ ఆర్థిక వ్యవస్త బలోపేతానికి పొదుపు చర్యలు తీసుకోవాల్సిందే. కఠిన చర్యలకు ఉపక్రమించాలి. కేవలం కాన్వాయ్‌ల కార్లు రద్దుతో చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేసిన పొదుపు సూచనలు పరిస్థితి తీవ్రతను మరింత స్పష్టం చేశాయి. స్టాక్‌మార్కెట్లు కుప్పకూలి, లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరి కావడం, విదేశీ పెట్టుబడు దారులు పెద్ద ఎత్తున నిధులు వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలన్నీ ఆర్థికసంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నాయి.అదే సమయంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న తీరు మరింత ఆందోళనకరం. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.48 శాతానికి చేరి 13 నెలల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఆహార ద్రవ్యోల్బణం 4.2 శాతానికి పెరగడం సామాన్య కుటుంబాల పై తీవ్రమైన భారం మోపుతోంది. పప్పుధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, పాల ఉత్పత్తుల ధరలు వరుసగా పెరుగుతుండగా, ప్రజల ఆదాయం మాత్రం పెరగడం లేదు. దేశ వ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తుండటం, అసంఘటిత రంగంలో ఉపాధి క్షీణించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల నిధులను తెగ్గోయడం వంటి చర్యలు ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని దారుణంగా దెబ్బతీశాయి. దీనికితోడు ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచక తప్పదని సూచనలు చేస్తున్నారు. ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా కూడా ఇదే విషయం చెప్పారు. ధరాఘాతం నుండి ప్రజలకు ఊరటనిచ్చే చర్యలు తీసుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం మరింతగా భారాలు మోపేందుకు కసరత్తు చేయడం దారుణం! అంతర్జాతీయ ముడి చమురు ధరలు పెరుగుతుండటాన్ని సాకుగా చూపుతూ పెట్రో ఉత్పత్తుల ధరలు పెంచడానికి ఇప్పటికే సిద్ధమైంది. 'పెట్రో ధరలు పెరగవని నేను చెప్పలేను అంటూ సాక్షాత్తు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇదే మాదిరి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చంటూ రిజర్వు బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన వ్యాఖ్యలతో దేశంలో పెట్రో మోత తప్పదని తేలిపోయింది. అయితే, ఏ స్థాయిలో ధరలు పెరుగుతాయి, ఎప్పటి నుండి పెరుగుతాయి అన్న అంశంపైనే స్పష్టత రావాల్సిఉంది. నాలుగేళ్లుగా పెట్రో ధరలు పెరగలేదంటూ తాజాగా చేయబోయే పెంపునకు సమర్థనగా కేంద్రం చేస్తున్న వాదనలు ఏ మాత్రం సమర్థనీయం కాదు. పెట్రో ధరలు పెరగ్గానే అమాంతంగా అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుతాయి. కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. పొదుపు అన్నది ప్రజాప్రతినిదుల దుబారాలను తగ్గించడంతో మొదలు కావాలి. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం పెరిగి, దాని ప్రభావం అన్ని వస్తువులపై పడటం ఖాయం. బంగారం కోనుగోళ్లను ఏడాదిపాటు నిలిపి వేయాలని ప్రధాని సూచించగా, కేంద్ర ప్రభుత్వం తాజాగా బంగారం, వెండిపై దిగుమతి సుంకాలను 6 నుండి 15 శాతానికి పెంచడం కూడా ప్రజలపై భారాలు మోపడం తప్ప మరోటి కాదు. ప్రజలు త్యాగాలు చేస్తే ప్రజాప్రతినిధులు ఎంజాయ్ చేయడం ఎంతవరకు సమంజసం. లక్షల్లో జీతు, భత్యాలు, ఉచిత బంగళాలు, కరెంట్ ఫ్రీ, ఫోన్లు ఫ్రీ ఎందుకో చెప్పాలి. ఇవన్నీ ప్రజలను ఉద్ధరించే చర్యలు ఎంతమాత్రం కావు. దీనికితోడు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఒత్తిడిలో ఉండటం, రైతాంగ ఆదాయం స్థిరంగా లేకపోవడం వంటి అంశాలు దేశ ఆర్థిక వృద్ధిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ధరల నియంత్రణ చర్యలు, ఉపాధి హామీ, వ్యవసాయ, చిన్న పరిశ్రమల రక్షణపై దృష్టి పెట్టాలి. పొదుపును సీరియస్‌గా తీసుకుని ప్రజాప్రతినిధుల జీతాలు, పెన్షన్లు రద్దు చేయాలి. వారి విదేశీ ప్రయాణాలను, విమానాలను వేసుకుని ఊరేగడాన్ని, హెలకాప్టర్లు వేసుకుని ఊరూరా తిరగడాన్ని అడ్డుకోవాలి. ఇవి మాత్రమే దేశానికి మేలు చేస్తాయి. ఈ దిశగా విప్లవాత్మక చర్యలకు దిగాలి.

# చక్కెర ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం

### ఎగుమతులను నిషేధిస్తూ ఉత్తర్వులు

న్యూఢిల్లీ,మే14 : పంచదార ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎగుమతులను తక్షణం నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశీయంగా చక్కెర ధరలు పెరగకుండా, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం.. ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టంచేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఈ నిషేధం కొనసాగుతుందని తెలిపింది. అయితే, ఈ ఉత్తర్వులకు ముందే లోడింగ్ ప్రారంభమైనా, చక్కెర నిల్వలను కస్టమ్స్‌కు అప్పగించినా వాటి ఎగుమతులకు అనుమతిస్తామని వెల్లడించింది. కాగా.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాల ప్రకారం ఐరోపా, అమెరికాకు ఈ ఎగుమతుల నిషేధం వర్తించదని ప్రభుత్వం పేర్కొంది.

## ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష షెడ్యూల్

### నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,మే14: ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు విడుదల చేశారు. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందని కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు.

## చెన్నై ఎక్స్‌పెస్‌లో సాంకేతిక లోపం

### రెండున్న గంటలపాటు నిలిపివేత

నల్లగొండ,మే14 నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో చెన్నై ఎక్స్‌ప్రెస్ రెండున్నర గంటలు పాటు నిలిచిపోయింది. ఇంజిన్‌లో విద్యుత్ సమస్య తలెత్తడంతో రైలు ఆగిపోయింది. మరమ్మతుల అనంతరం రైలు 9:50 గంటలకు బయలుదేరి వెళ్లింది. ట్రైయిన్ ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో ట్రైన్‌లో ఫ్యాన్లు, ఎసిలు పనిచేయకపోవడంతో నానాయాతన పడ్డారు.

## హైదరాబాద్‌లో మరోమారు భారీగా డ్రగ్స్ పట్టివేత

- డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి పట్టివేత

హైదరాబాద్,మే14 : నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సూరారం-కొంపల్లి హైటెన్షన్ రోడ్‌లో డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్నోవా కారులో డ్రగ్స్ తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో కారు ఆపిన అధికారులు.. తనిఖీలు చేపట్టగా డ్రగ్స్ బయటపడింది. నిందితులు నుంచి మూడు గ్రాములు ఎండీఎంఏ, 36 గ్రాముల ఓజీ కుష్, 7 గ్రాముల చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.2.58 లక్షలు ఉంటుందని అంచనా.బడా బాబుల పిల్లలే టా÷-గ్గ÷ట్‌గా డ్రగ్స్ అమ్మకాలు జరిపి.. నిందితులు భారీగా సొమ్ము చేసుకుంటు న్నట్లు ఎస్టీఎఫ్‌బీ అధికారులు తెలిపారు. డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్‌తో పాటు కారును సీజ్ చేశారు. డ్రగ్స్‌ను ఎవరి వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు, ఎప్పటి నుంచి ఈ దందా నడిపిస్తున్నారనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుల వెనక పెద్ద ముఠా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఢిల్లీలో మరో నిర్భయ ఘటన

- వివాహితపై డ్రైవర్, కండక్టర్ అత్యాచారం

న్యూఢిల్లీ,మే14: రాజధాని ఢిల్లీ మరోమారు నిర్భయ లాంటి ఘటన చోటుచేసుకుంది. తాజాగా షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బస్సు డ్రైవర్, కండక్టర్ తనపై అత్యాచారం చేశారని ఒక వివాహిత ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. నగరంలోని రాణీబాగ్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మంగోల్‌పురిలోని ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. పీతమ్‌పురాలో నివస్తున్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు. కాగా, సోమవారం రాత్రి విధులు ముగించుకున్న ఆమె తిరిగివస్తుండగా సరస్వతీ విహార్ వద్ద ఒక స్లీపర్ బస్సు వచ్చి ఆగింది. బస్సు డోర్ వద్ద నిలబడి ఉన్న వ్యక్తి మొదట బాధితురాలిని టైమ్ అడిగి ఆ తరువాత బలవంతంగా బస్సులోకి ఎక్కించాడు. ఆ తరువాత బస్సును నాంగ్లోయి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి నిందితులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. బాధితురాలికి వైద్య పరీక్షల అనంతరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. కేసుపై దర్యాప్తు ప్రారంభించారు.

## గార్బేజీ స్టేషన్‌లో జెసిబి వాహనాలు

- కొత్త వాహనాలను ప్రారంభించిన ఎంపి

విజయవాడ,మే14: విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో 5 జేసీబీ వాహనాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(వీఎంసీ) ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో జేసీబీ వాహనాల ప్రారంభం ఆనందదాయకమని అన్నారు. గతంలో ఈ ప్రాంత వాసులు అనేక సమస్యలతో ఇబ్బంది పడేవారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే బోండా ఉమా.. నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కారణం ఎమ్మెల్యే ఉమా అనడంలో అతిశయోక్తి లేదన్నారు. డ్రైనేజ్‌లు, రోడ్లను సుందరీకరణగా తీర్చిదిద్దామన్నారు. గత ప్రభుత్వంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చిన్న పనులు కూడా జరగలేదని విమర్శించారు. గ్రేటర్ విజయవాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. జేసీబీ యాజమాన్యానికి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్లమెంట్ సభ్యులు నిరంతరం కేంద్రం నుంచి నిధులు తెస్తున్నారని ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తెలిపారు.

# పంజాబ్‌పై శివమెత్తిన తిలక్.. కెప్టెన్‌గా తొలి మ్యాచ్ గెలిపించిన బుమ్రా..!



పంతొమ్మిదో సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు వరసగా ఐదో ఓటమి ఎదురైంది. ధర్మశాలలో తిలక్ వర్మ(75 నాటౌట్) శివమెత్తగా.. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో పంజాబ్‌ను చిత్తు చేసింది. 201 ఛేదనలో శుభారంభం దక్కినా.. మిడిల్ ఓవర్లలో వికెట్లు పడడంతో పంజాబ్ పోటీలోకి వచ్చింది. కానీ, తిలక్ పట్టువదలకుండా ఆఖరిదాకి నిలబడ్డాడు.. చివరి ఓవర్లో 6, 4 తో ముబైకి ఆరు వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. ఇక కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే బుమ్రా జట్టును గెలిపించాడు.

లీగ్ దశలో ఎనిమిది ఓటములతో ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన ముంబై ఇండియన్స్ ఇతర జట్లను దెబ్బతీస్తోంది. ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌పై ముంబై అదిరే విక్టరీ కొట్టింది. భారీ ఛేదనలో పంజాబ్ బౌలర్లను ఉతికేస్తూ తిలక్ వర్మ(75 నాటౌట్) ఒంటిచేత్తో ముంబైకి నాలుగో విజయం అందించాడు. దాంతో..ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి ముందుకు వెళ్లాలనుకున్న పంజాబ్ 13 పాయింట్ల వద్దే ఆగిపోయింది. ఆఖరి ఓవర్లలో పట్టుసడలించి పంజాబ్‌ను రెండొందలు కొట్టేందుకు అవకాశమిచ్చిన ముంబై ఛేదనలో ఓపెనర్లు రియాన్ రికెల్టన్(48), ఇంప్యాక్ట్ సబ్ రోహిత్ శర్మ(25)లు శుభారంభమిచ్చారు. రికెల్టన్ బౌండరీల మోతతో స్కోర్ బోర్డును ఉరికించాడు. విజయాన్ని లాగేసుకుంటున్న ఈ జోడీని అజతుల్ల(0) విడదీశాడు. కాసేపటికే నమన్ ధిర్(9) బిగ్ షాట్ ఆడబోయి అర్ష్‌దీప్ చేతికి చిక్కగా.. చాహల్ ఓవర్లో హిట్‌మ్యాన్ బౌల్డయ్యాడు. తిలక్ వర్మ(75 నాటౌట్), రూథర్‌ఫోర్డ్(20)లు గెలుపు బాధ్యత తీసుకొని భాగస్వామ్యం నిర్మించారు.పంజాబ్ బౌలర్లను కాచుకొని నాలుగో వికెట్‌కు 61 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని అజ్మతుల్ల విడగొట్టాడు. కానీ, తిలక్ తగ్గలేదు. యాన్సెన్ ఓవర్లో లెగ్ సైడ్ సిక్సర్‌తో యాభై పూర్తి చేసుకున్నాడు. యాన్సెన్ ఓవర్లో జాక్స్(25 నాటౌట్) తిలక్ 22.. ఆపై అర్ష్‌దీప్ బౌలింగ్‌లో 19 రన్స్ పిండుకున్నారు. బార్ట్‌లెట్ వేసిన చివరి ఓవర్లో 15 రన్స్ అవసరమవ్వగా.. తొలి బంతినే జాక్స్ స్టాండ్స్‌లోకి పంపాడు. తర్వాత సింగిల్.. నాలుగో బంతికి తిలక్ సిక్సర్ బాదాడు. ఐదో బంతికి బౌండరీ రాగా ముంబై ఆరు వికెట్లతో పంజాబ్‌ను మట్టికరిపించింది.

**దంచేసిన ప్రభ్‌సిమ్రన్**

ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన పంజాబ్ కింగ్స్ తడబడినా చివరకు భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(57) అర్ధ శతకంతో చెలరేగినా.. శార్దూల్ ఠాకూర్(4-39) సూపర్ స్పెల్‌తో మిడిలార్డర్ కుప్పకూల్చాడు. దీపక్ చాహర్(2-36) సైతం బెంబేలెత్తించగా పంజాబ్ స్కోర్ 150 దాటితే గొప్ప అనిపించింది. కానీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్(38), ఇంప్యాక్ట్ సబ్ విష్ణు వినోద్(15 నాటౌట్), బార్ట్‌లెట్(18 నాటౌట్)లు డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడగా అయ్యర్ సేన ముంబై ముందు 201 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

## 2026 ట్రై సిరీస్‌కు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ

- టీమ్‌ఇండియాలోకి వైభవ్ సూర్యవంశీ ఎంపిక

కేప్టెన్‌గా తిలక్ వర్మ, వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్

రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి టీమ్ ఇండియా పిలుపు అందింది. సెలక్టర్లు అతడిని భారత జాతీయ జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం క్రికెట్ లవర్స్ ఐపీఎల్ ఎంజాయ్ చేస్తున్న వేళ బీసీసీఐ మరో కీలక సిరీస్‌కు భారత్- ఏ జట్టును ప్రకటించింది. వచ్చే నెల శ్రీలంక, అఫ్గానిస్థాన్ జట్లతో జరగనున్న ట్రై సిరీస్‌కు 15 మందితో కూడిన జట్టును వెల్లడించింది. ఈ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రియాన్ పరాగ్ వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్‌కు వైభవ్‌ను కూడా ఎంపిక చేశారు.వైభవ్‌తోపాటు పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ఆయుశ్ బదోనీ, విప్రజ్ నిగమ్, హర్ష్ దూబే, యశ్ ఠాకూర్, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, అర్షద్ ఖాన్ తొలిసారి టీమ్‌ఇండియా పిలుపు అందుకున్నారు. ఈ జట్టులో దాదాపు ప్రస్తుత ఐపీఎల్?లో అదరగొడుతున్న ఆటగాళ్లకే సెలక్టర్లు ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే ఈ సిరీస్?తో వైభవ్?ను ఎప్పుడెప్పుడు టీమ్‌ఇండియా జట్టులో చూద్దామా అనుకున్న ప్రేక్షకుల ఎదురుచూపులకు తెరపడినట్లు అయ్యింది! మరి మన కుర్రాళ్లు ఎంతవరకు ఆకట్టుకుంటారో చూడాలి.కాగా, భారత్- శ్రీలంక- అఫ్గానిస్థాన్ జట్లు తలపడనున్న ఈ సిరీస్?ను వన్డే ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. శ్రీలంక వేదికగా జూన్ 09న సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్?లో ఆతిథ్య శ్రీలంకతో భారత్ తలపడనుంది. ఒక్కో జట్టు ఈ సిరీస్?లో నాలుగేసి మ్యాచ్‌లు ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు టైటిల్ ఫైట్‌లో పాల్గొంటాయి. జూన్ 21న ఫైనల్ మ్యాచ్ ఉండనుంది.

**ట్రై సిరీస్‌కు భారత్ ఏ జట్టు**

తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాంశ్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, నిషాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), విప్రజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్‌వీర్ సింగ్, అన్షుల్ కంబోజ్, అర్షద్ ఖాన్'

## కేడీ ట్రైలర్ విడుదల




ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## మైసా కోసం ర ష్మిక ప్రత్యేక ట్రైనింగ్




స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

# కురుప్పు విడుదలకు ముందే ఇబ్బందులు

**చివరి నిముషంలో షోలు రద్దు**




తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు. అయితే తదుపరి షోలు ఎప్పుడు ప్రారంభమవుతాయన్న విషయంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమాకు సంబంధించి నిర్మాతల పాత బకాయిలే ప్రస్తుతం సమస్యలకు కారణమయ్యాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

## పురుషుల క్రికెట్ జట్టుకు మహిళా కోచ్..



క్రికెట్ ప్రపంచంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రీడల్లో లింగ వివక్షను చెరిపివేస్తూ, ప్రతిభకు పట్టం కట్టే దిశగా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఒక సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. పురుషుల క్రికెట్ జట్టుకు కోచింగ్ ఇచ్చే బాధ్యతను ఒక మహిళా క్రికెటర్‌కు అప్పగించింది. ఇంగ్లాండ్ టెస్ట్ జట్టు (స్టోక్స్ సేన) కోసం ఫీల్డింగ్ కోచ్‌గా ఆ దేశ దిగ్గజ మహిళా క్రికెటర్ సారా టేలర్‌ను ఎంపిక చేస్తూ అధికారిక ప్రక్రియను పూర్తి చేసింది. పురుషుల అంతర్జాతీయ క్రికెట్ జట్టుకు ఒక మహిళ కోచ్‌గా వ్యవహరించబోతుండడం క్రీడా చరిత్రలోనే ఇదే తొలిసారి కావడం విశేషం. సారా టేలర్ ఇంగ్లాండ్ మహిళా క్రికెట్ జట్టులో ఒక అద్భుతమైన వికెట్ కీపర్ బ్యాటర్‌గా గుర్తింపు పొందింది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న సారా, తన సుదీర్ఘ కెరీర్‌లో ఇంగ్లాండ్ తరపున వివిధ ఫార్మాట్లలో మొత్తం 226 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఆమె వికెట్ల వెనుక చూపించే చురుకుదనం, బ్యాటింగ్‌లో ఆమెకున్న నైపుణ్యం ప్రపంచవ్యాప్తంగా ఎందరో అభిమానులను సంపాదించి పెట్టింది. మానసిక ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, కోచింగ్ రంగంలో తనదైన ముద్ర వేస్తోంది. సారా టేలర్‌కు కేవలం క్రీడాకారిణిగానే కాకుండా, కోచ్‌గా కూడా మంచి అనుభవం ఉంది. గతంలో ఆమె ఇంగ్లాండ్-ఎ జట్టు కోచింగ్ బృందంలో సభ్యురాలిగా పనిచేసింది. కేవలం జాతీయ స్థాయిలోనే కాకుండా, ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ ఆమె తన ప్రతిభను నిరూపించుకుంది. సాధారణంగా పురుషుల జట్లకు పురుషులే కోచ్‌లుగా ఉండడం మనం చూస్తుంటాం. కానీ సారా టేలర్ నియామకం ఈ సంప్రదాయాన్ని బద్దలు కొట్టింది. ఇది కేవలం ఒక నియామకం మాత్రమే కాదు, భవిష్యత్తులో మరికొంతమంది మహిళా కోచ్‌లు పురుషుల జట్లతో కలిసి పనిచేయడానికి ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. మహిళా క్రికెటర్లకు కేవలం ఆటకు మాత్రమే పరిమితం కాకుండా, రిటైర్మెంట్ తర్వాత అత్యున్నత స్థాయి కోచింగ్ బాధ్యతలు చేపట్టవచ్చనే నమ్మకాన్ని ఈ నిర్ణయం కలిగించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609